కష్టాల సేద్యం

- ఏటా పెరుగుతున్న సాగు ఖర్చులు
- రైతు భరోసా కేంద్రాల్లో దొరకని ఎరువులు, విత్తనాలు
- పెట్రేగిపోతున్న ప్రైవేటు దందా

విశాలాంధ్ర-తొట్టంబేడు : "రైతూ రైతూ రైతో... పాడుగాను నీ రాతో..!మెతుకుమెతుకుపైనీపేరున్నా వెతుకులాట నీ బతుకు... చివరకు చేరుతుంది ఏ చితికో..! నువ్వు పండించే ధాన్యమే ఆ దేవుడి గుడిలో ప్రసాదం... ఆ దేవుడికెందుకు తెలియదు నీ ఇంట్లో ఉన్న విషాదం...! కళ్ళకద్దుకొని తింటారే...నీ కన్నీళ్లు లెవరూ బాపరే..!" అంటూ ఇటీవల విడుదలైన ఓ విషాద జానపద గేయాన్ని తలంపుస్తున్నాయి రైతు కష్టాలు. ప్రకృతి విపత్తులను తట్టుకుని, సాగు కష్టాలను దాటుకుని, ఆరుగాలం శ్రమిస్తూ దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతకు ఆపన్నహస్తం అందిం చేవారు కరువవుతున్నారు. పెట్టుబడి సాయం, ఇన్ పుట్ సబ్సిడీ, ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించడంలో ప్రభుత్వాలివీ ఎపుడూ నిర్లక్ష్యమే. ఏటా సాగు ఖర్చులు పెరిగిపోతుండడంతో అన్నదాతల పరిస్థితి అగమ్య గోచరంగా మారుతోంది. శ్రీకాళహస్తి వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలో ఇప్పటికే 50 శాతం వరి నాట్లు పూర్తికావస్తున్నా రైతుకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. రైతుకు భరోసా కేంద్రాలు అక్కరకు రాకుండా పోతుండడం బాధాకరం.రైతు భరోసా కేంద్రాల్లో దొరకని ఎరువులు, విత్తనాలు తూర్పు మండలాలు పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతాలు. ఉమ్మడి చిత్తూరు జిల్లా ధాన్యాగారంగా ఈ మండలాలకు పేరుంది. వరి, వేరుశనగ, చెరుకు, వాణిజ్య పంటలు అధికంగా పండిస్తుంటారు. రబీలో అత్యధికంగా వరిని సాగు చేస్తుంటారు రైతులు. రబీ సీజన్‌కు సంబంధించి శ్రీకాళహస్తి వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలో 25 నుంచి 30 వేల హెక్టార్లలో వరిని పండించడం సాధారణం. ఈ నేపథ్యంలో ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కాకున్నా అవసరమైన మేరకు పడటం, అందుబాటులో తెలుగుగంగ నీరు ఉండడంతో అక్టోబరులోనే తూర్పు మండలాల రైతులు పొలంబడిలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే 50శాతం వరినాట్లు పూర్తికావచ్చాయి. అయితే ఇప్పటివరకు రైతుల డిమాండుకు అనుగుణంగా విత్తనాలను, కాంప్లెక్స్ ఎరువులను, యూరియాను అందుబాటులో ఉంచడంలో వ్యవసాయశాఖాధికారులు విఫలమయ్యారు. శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ పరిధిలో సుమారు 90 రైతు భరోసా కేంద్రాలు ఉండగా... 10 శాతం ఆర్బీకేల్లో కూడా ఎరువులు విత్తనాలు, అందుబాటులో లేక పోవడం విశేషం. సాధారణంగా రబీకి సంబంధించి సుమారు 3 వేల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువుల అవసరం ఇక్కడి రైతులకుంది. అయితే ఇప్పటివరకు 600 మెట్రిక్ టన్నుల ఎరువులు మాత్రమే ఆర్బీకేలకు చేరినట్లు సమాచారం. అదేవిధంగా రైతుల్లో విత్తనాల డిమాండు ఉన్నా ఆర్బీకేల్లో సున్నా శాతం నిల్వలున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కేంద్రం ఎరువుల ధరలు తగ్గించినా కూడా రైతు భరోసా కేంద్రాల్లో మాత్రం ఆన్ లైన్ ధరలకంటే రూ.100 అదనంగా విక్రయిస్తున్నారన్న విమర్శలు బలంగా ఉన్నాయి.పెట్రేగిపోతున్న ప్రైవేట్ దందా ఒకవైపు రైతు భరోసా కేంద్రాలను ప్రోత్సహిస్తామంటున్న ప్రభుత్వం... మరోవైపు ప్రైవేటు ఫెర్టిలైజర్ దుకాణాలను ఎర్రతివాచీ పరుస్తోందన్న విమర్శలున్నాయి. ప్రైవేటు దుకాణాల్లో ఎరువులు, విత్తనాల నిల్వలు కళకళలాడు తుండ దం...ఆర్బీకేల్లో నిండుకుండడం ఇందుకు నిదర్శనం. దీంతో ప్రైవేటు వ్యాపారులు ఎరువులు,విత్తనాలు,పురుగుమందులనుతమకిష్టమొచ్చినధరలకుఅమ్ముకుంటూ రైతులను దగా చేస్తున్నారు. గత ఏడాది యూరియా కృత్రిమ కొరతను సృష్టించి ప్రైవేటు వ్యాపారులు రైతులను దోచుకున్న సంగతి తెలిసిందే. అయితే ప్రైవేటు దుకాణాల్లోపెద్ద ఎత్తున దందా జరుగుతున్నా... రైతులు మోసపోతున్నా వ్యవసాయశాఖాధి కారులు దొంగ నిద్ర నటిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఏటా పెరుగు తున్న సాగు ఖర్చులు పొలంబడిలో ఏటికేటికీ సాగు ఖర్చులు పెరుగు తున్నాయే తప్ప తరిగేదేమీలేని పరిస్థితి. దుక్కి దున్నడం నుంచి విత్తు నాటే వరకు అన్నీ ఖర్చులే. ట్రాక్టరు కూలీలు, సాధారణ కూలీలు, ఎరువులు, విత్తనాలు ధరలు మూడేళ్లతో పోలిస్తే రెండింతలు పెరి గాయి. ప్రస్తుతం ఎకరా పొలంలో వరిని సాగు చేసేందుకు రైతుక వుతున్న పెట్టుబడి ఖర్చు రూ.30 వేలు దాతుతోంది. అయితే దిగుబ డిపై వస్తున్న ఆదాయం మాత్రం పెట్టుబడికి సైతం సరిపోవడం లేదు. ఏటేటాఅన్నదాతఅప్పులసేద్యంచేస్తున్నాచివరికిమిగులుతోందిమొండిచెయ్యే

బీడు పెట్టలేకే వ్యవసాయం: విజయకుమార్, రైతు.ఆరుగాలం

ఎరువుల ధరలిలా...

రకం	2020	- 2021	- 2022
యూరియా	: రూ.220	రూ.260	రూ.300
కాంప్లెక్స్	: రూ.1,000	- రూ.1400	- రూ.1350
డీఏపీ	: రూ.1,000	- రూ.1350	- రూ.1400
పొటాష్	: రూ. 800	- రూ.900	రూ.1700
10-26-26	: రూ.1,000	- రూ.1250	- రూ.1470
15-15-15	: రూ.1,000	- రూ.1150	-రూ.1500

కష్టపడి వరి పండించినా మిగిలేదేమీ లేదు. పొలాన్ని బీడు పెట్టలేకే కష్టమైనా పంట పెడుతున్నాం. ఎకరా పొలంలో వరిసాగు చేసేందుకు రూ.30 వేలు దాకా ఖర్చు అవుతుంది. పంట పండాక ధాన్యం అమ్మితే రూ.30 నుంచి రూ.40 వేలే వస్తోంది. ఆ వచ్చిన మొత్తం అప్పులకే పోగా, మూడు నెలల కష్టానికి ప్రతిఫలం సున్నా.ఆర్బీకేలను పటిష్టపరచాలి: గురవయ్య, సీపీఐ నేత ప్రతిష్ఠాత్మకంగా నెలకొల్పిన రైతు భరోసా కేంద్రాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచడం లేదు. ప్రైవేటు దుకాణాలకు టన్నుల కొద్దీ సరఫరా చేస్తున్న ప్రభుత్వం ఆర్బీకేలను నిర్లక్ష్యం చేయడంలో ఆంతర్యమేంటి? ప్రైవేటు దుకాణాల నుంచి అధికారులకుమామూళ్లుఅందుతుండడం వల్లే ఇలా జరుగుతోంది.

నాక్ పనులను సకాలంలో పూర్తి చేయండి

- ఉపకులపతి ఆచార్య జమున

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: వర్సిటీలో నాక్ పనులను సకాలంలో పూర్తి చేయాలని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య దువ్వూరు జమున అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆమె విశ్వవిద్యాలయంలోని హ్యూమానిటీస్ కళాశాల పరిధిలో ఉన్న పలు విభాగాలనం ఆకస్మికంగా సందర్శించారు. వివిధ విభాగాలలోని రికార్డులను, నాక్ కమిటీకి సంబం ధించిన వివిధ పనులను గురించి ఆరా తీశారు. ఆయా విభాగాలలోని అభివృద్ధి పనుల గురించి, విభాగానికి అవసరమైన సామాగ్రి, సౌకర్యాలు గురించి విభాగాధిపతులతో చర్చించారు. అనంతరం ఉపకులపతి ఆచార్య జమున కళాశాల ప్రిన్సిపాల్స్ తో సమావేశమై కళాశాల పరిధిలో నాక్ కమిటీకి సమర్పించవలసిన వివిధ రికార్డులను, ఇతర అంశాలను, పరిశోధన, అభివృద్ధి అంశాలను గురించి క్షుణ్ణంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాక్ కమిటీ త్వరలో వర్సిటీని సందర్శించనున్న నేపథ్యంలో కమిటీ ముందు ఉంచవలసిన అన్ని రకాల రికార్డులను, బోధన, పరిశోధనా అంశాలకు సంబంధించిన గత ఐదు సంవత్సరాల రికార్డులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. బోధన, భోధనేతర సిబ్బంది విధులకు సక్రమంగా హాజరు కావా లని సూచించారు. లేనియెడల కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరి ంచారు. వర్సిటీలో చాలాకాలంగా మరుగున పడిన కుర్చీలు, టేబుల్స్ ఒక చోటికి చేర్చి వాటికి మరమ్మతులు చేయించి తిరిగి ఆయా విభాగాలకు చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఉపకులపతి ఆదేశించారు. వర్సిటీకి ఇటీవల కాలంలో ఎన్నో అవార్డులు, రివార్డులు వచ్చాయని, వాటన్నిటిని క్రమ పద్ధతిలో విభాగాల వారీగా సిద్ధంగా ఉంచాలని సూచించారు. వర్సిటీలో పెండింగ్లో ఉన్నటువంటి పనులను, భవనాల ఆధునీకరణను సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నాక్ కమిటీ సందర్శనకు ప్రతి విభాగం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య డి.ఎం. మమత మాట్లాడుతూ మాట్లాడుతూ విభాగాలలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు. వర్సిటీలోని అన్ని భవనాలు, విభాగాలలో ఇంటర్నెట్, త్రాగునీరు, కరెంటు, మూత్ర శాలల సదుపాయాలు సక్రమంగా ఉండేవిధంగా పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ఇంజనీర్, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బందిపాల్గొన్నారు.

26న పీఎస్ఎల్వీ సి-54 రాకెట్ ప్రయోగం

- ప్రయోగానికి సిద్ధమవుతున్న పిఎస్ఎల్వి రాకెట్

విశాలాంధ్ర - సూళ్లూరుపేట :అంతరిక్ష ప్రయోగాలలో వరుస విజయపరంపరను కొనసాగిస్తున్న ఇస్రో మరో ప్రయోగానికి సన్నద్ధమవుతోంది. అత్యున్న వాహకనౌక పీఎస్ఎల్వీ ద్వారా ఈనెల 26న ప్రయోగానికి ఏర్పాట్లు చేస్తోంది. తిరుపతి జిల్లా శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రం సతీష్ సెంటర్లో ఇందుకు సంబ ంధించిన ఏర్పాట్లు వేగవంతంగా జరుగు తున్నాయి.భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో రాకెట్ ప్రయోగానికి సన్నద్ధ మవుతోంది. శ్రీహరి కోటలోని షార్ నుంచి ఈ నెల 26న పీఎస్ ఎల్వీ-సీ 54 రాకెట్ ప్రయోగం జరగనుంది. ఇప్పటికే రాకెట్ మూ డు దశల అనుసంధాన పనులు పూర్తిచేసి నాలుగో దశలో ఉపగ్ర హాన్ని మంగళవారం అమర్చే ప్రక్రియలో శాస్త్రవేత్తలు ఉన్నా రు. ఈ రాకెట్ ద్వారా ఓషనాశాట్- 3 ఉపగ్రహ ంతో పాటు ఇస్రో, భూటాన్ సంయుక్తంగా రూపకల్పన చేసిన ఉపగ్రహం, మరో నాలుగు వాణిజ్య ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపను న్నారు. నిన్న ప్రైవేట్ రాకెట్ ప్రయోగానికి కోసం సార్ కు వచ్చిన ఇస్రో చైర్మన్ డాక్టర్ ఎస్. సోమనాథ్ రాకె ట్ను అనుసంధాన పనులను పరిశీలించారు. ప్రయోగ ఏర్పాట్లపై శాస్త్రవేత్తలతో చర్చించారు. 26న ఉదయం 11:56గంటలకు షార్లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీరాకెట్నింగిలోకిఎగరనుంది. అని శాస్త్రవేత్తలు తెలిపారు.

నిబంధనల ప్రకారమే సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ నియామకం

-ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు -

విశాలాంధ్ర- తిరుపతి : ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్పిడిసిఎల్)లో నియమనిబంధనల ప్రకారమే కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రిడ్రెస్సల్ ఫోరమ్ (సిజిఆర్ఎఫ్) చైర్ పర్సన్ నియామకాన్ని చేపడుతున్నామని ఆ సంస్థ చైర్మన్ - మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రజ్యోతి దినపత్రికలో మంగళవారం "మనోడికి ఇచ్చేద్దాం చాన్స్!" అనే శీర్షికతో ప్రచురితమైన కథనంపై ఆయన స్పందించారు. ఎస్పిడిసిఎల్లో చైర్ పర్సన్ నియామకానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ నియంత్రణా మండలి (ఎపిఇఆర్ సి) జారీ చేసిన నియమ నిబంధనల ప్రకారమే మొదటగా ఈ యేడాది ఆగస్టు 21న దినపత్రికల్లో ప్రకటన ప్రచురితమైందన్నారు. అయితే అభ్యర్థుల నుంచి స్పందన కొరవడడంతో ఎపిఇఆర్ సి అనుమతితో మళ్ళీ ఈ నెల 6వ తేదీన వివిధ దినపత్రికల్లో ప్రకటన ప్రచురితమైందన్నారు. ఈ మేరకు సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ పోస్టు కోసం ఈనెల 26వతేదీ వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం వుందన్నారు. 'మనోడి'కి ఉపాధి కలిగించేందుకు ఎపిఎసిపిడిసిఎల్ హడావుడి చేస్తోందని పేర్కొనడంలో వాస్తవం లేదన్నారు.

రేపు వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా విడుదల

విశాలాంధ్ర - తిరుమల : వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా డిసెంబరు నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను నవంబరు 24వ తేదీన ఉదయం 10 గంటలకు టీటీడి ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు ఈ విషయాన్ని గమనించి ఆన్‌లైన్‌లో ఉచిత దర్శన టోకెన్లు బుక్ చేసుకోవాలని టీటీడీ కోరడమైనది.

749 మంది రైతులు సున్నా వడ్డీకి అర్హులు

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట మండల పరిధిలో రైతుభరోసా కేంద్రాలలో సున్నావడ్డీ పంటరుణాల అర్హుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని మండల వ్యవసాయ అధికారి గణేష్ తెలియజేశారు. నాయుడుపేట మండల పరిధిలో 749 మంది రైతులు సున్నావడ్డీకి అర్హులు అని తెలిపారు. లక్షరూపాయల లోపు పంటరుణం తీసుకుని ఏడాదిలోపు తిరిగి బ్యాంకు చెల్లించిన రైతులకు ఈ సున్నావడ్డీ పంట రుణానికి అర్హులని ఆయన తెలిపారు.

రూ.23వేల మద్యం ధ్వంసం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు సెబ్ కార్యాలయ పరిధిలో అధికారులు నిర్వహించిన వివిధ దాడుల్లో స్వాధీనం చేసుకున్న 23 వేల రూపాయల విలువ కలిగిన మద్యాన్ని ఉన్నత అధికారుల ఆదేశాలు మేరకు ధ్వంసం చేసినట్లు గూడూరు సెబ్ సూపరింటెండెంట్ రవి కుమార్ తెలిపారు. గూడూరు రెండో పట్టణ పరిధిలోని సెబ్ కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కేసులలో స్వాధీనం చేసుకున్న మూడు వాహనాలకు బహిరంగ వేలం పాటలు నిర్వహించామన్నారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు మూడు వాహనాలకు బహిరంగ వేలం పాటల నిర్వహించగా వీటిలో ఒక వాహనం తొమ్మిది వేల రూపాయలకు అమ్ముడు పోయిందన్నారు. మిగిలిన రెండు వాహనాలను ఉన్నత అధికారుల సూచన మేరకు ఈ నెల 30వ తేదీన తిరిగి బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తామన్నారు. అధికారులు వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న 23 వేల ఆరు వందల రూపాయల విలువ కలిగిన 29 లీటర్ల మద్యం మద్యాన్ని కార్యాలయ ఆవరణలో పారబోసినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలోకుమార్‌సిఐవిజయ్‌కుమార్,సిబ్బందిపాల్గొన్నారు.

పెంచిన డీజిల్, పెట్రోల్ రేట్లు తగ్గించాలి

- ఆటో కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తంజావూరు మురళి డిమాండ్

విశాలాంధ్ర - గూడూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డీజల్, పెట్రోల్ ధరలు తగ్గించాల్సి%శీ%ది పోయి వ్యాట్ పేరుతో ఆటో కార్మికులను, ప్రజలను దోచుకుంటున్నాని ఆటో కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తంజావూరు మురళి అన్నారు. మంగళవారం గూడూరు పట్టణంలోని మాయాబ జార్ సీపీఎం కార్యాలయంలో ఆటో డ్రైవర్స్, కార్మిక సంఘం గూడూరు కమిటీ సమావేశం భాస్కర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఆటో డ్రైవర్లు బాగా చదువుకొని ఉద్యోగాలు లేక, బతుకుదెరువు దొరక్క కుటుంబాన్ని పోషించలేక నానా ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వాలు వారికి సదుపాయాలు చూపించాల్సింది పోయి నిత్యం పోలీసులు ఈ చలానాల పేరుతో దాడులు నిర్వహిస్తూ ఆటో కార్మికుల జీవనానికి అడ్డు తలుగుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి. మణి, రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు అడపాల ప్రసాద్, జిల్లా మున్సిపల్ కార్మిక సంఘం కార్యదర్శి బి.గోపి, గూడూరు సిఐటియు ఆటో కార్మిక సంఘం కార్యదర్శి బివి. రమణయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బహిరంగ ప్రసవం పై డిఎంహెచ్ఓ విచారణ

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : తిరుపతి ప్రసూతి వైద్యశాల వద్ద ఆదివారం బహిరంగ ప్రదేశంలో ఓ మహిళ ప్రసవించిన సంఘటనపై వచ్చిన విమర్శలకు స్పందించిన జిల్లా కలెక్టర్ జిల్లా వైద్యశాఖ అధికారి (డీఎంహెచ్వో) ని విచారణ అధికారిగా నియమించారు. దీంతో డిఎంహెచ్వో డాక్టర్ శ్రీహరి సోమ, మంగళవారలో ఆసుపత్రి వద్ద విచారణ చేపట్టారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి స ఈ నెల 20 న ఆదివారం సాయంత్రం దాదాపు 04.10 గంటలకు కంతీర, వయస్సు 21 సంవత్సరాల ఉత్తర భారతీయ బిలాస్ పూర్ మహిళ కడుపు నొప్పితో బాధపడుతూ ఎస్వీ మెడికల్ కాలేజీ బాయ్స్ హాస్టల్ పక్కన ఉన్న టీ స్టాల్ ముందు పడిపోయిందని టీ స్టాల్‌లో ఉన్న వారు, ఆసుపత్రి చుట్టుపక్కల ఉన్న పేషెంట్ల సహాయకులు, పైన పేర్కొన్న మహిళ గర్భవతి అని మరియు ఆమె ప్రసవ వేదనతో ఉందని గమనించి పేషంట్ల సహాయకులు అక్కడనే ఆమెకు పురుడు చేశారని తదుపరి సహాయం కోసం ఆసుపత్రి సిబ్బందికి వారు తెలియజేయడంతో ఆసుపత్రి సిబ్బంది ఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకుని పేషెంట్‌ని, పాపను లేబర్ రూమ్‌లోకి తీసుకొచ్చి మిగిలిన డెలివరీ పూర్తి చేసి తల్లీబిడ్డకు వైద్య సహాయం అందచేసి రక్షణ కల్పించారు. ప్రసవించిన శిశువు 2.2 కిలోల జనన బరువు కలిగిన ఆడ శిశువుకు నియో-నాటల్ కేర్ అవసరం ఉన్నందున శిశువును నియో-నాటల్ కేర్ కోసంఎస్ఎన్సియుకి మార్చడం జరిగింది. ఈ విచారణ సందర్భంగా తెలియవచ్చిన సమాచారం మేరకు ఆమె మానసిక పరిస్థితి నిలకడగా లేదని, ఇద్దరు అపరిచిత వ్యక్తులు ఆమెను క్యాంపస్‌లో ఆహారం ఉచితంగా దొరుకుతుందని ఇక్కడ వదిలివెళ్ళారని , ఆమెను ఎవరూ గర్భవతి అని గమనించలేదని అంతే కాకుండా ఆమె మానసిక స్థితి కారణంగా ఆమె గర్భవతి అని కూడా ఆమెకు తెలియలేదని, అందుకే వైద్య పరీక్షలు, చికిత్స కోసమని ఆసుపత్రికి రాలేదని, ఆమె పట్ల వైద్యం అందించుటలో నిర్లక్ష్యంగా సిబ్బంది వ్యవహరించలేదని కలెక్టర్ తెలిపారు.

సిమెంటు, స్టీలు, హామాలీ కార్మికులకు కూలి రేట్లు పెంచాలి

- ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్. నాగరాజు

విశాలాంధ్ర - పుంగనూరు: పుంగనూరు పట్టణంలో సిమెంటు స్టీలు విభాగంలో పనిచేస్తున్న హామాలి కార్మికులకు ,షాప్ యాజ మాన్యం యూనియన్ నాయకులు, హమాలీ యూనియన్ నాయకత్వంలో మూడు సంవత్సరాలకొకసారి ఇరువర్గాలు కూర్చొని చర్చి ంచి కూలీ రేట్లు పెంచడం ఆనవాయితీగా వస్తున్నది. కానీ ప్రస్తు తం చేసుకున్న అగ్రిమెంట్ కాలం పూర్తి అయి సుమారు 5 సంవత్సరాలు పూర్తి కావస్తున్న ప్రస్తుతం పెరు గుతున్న నిత్యవసర వస్తువులకు ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెరగకపోవడంతో హామాలి కార్మికుల కుటుంబాలు ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .ప్రస్తుతం హామాలీ కార్మికులకు వస్తున్న ఆదాయంతో కుటుంబాలు పోషించలేక పిల్లలును చదివించుకోలేక, ఇంటి బాడుగులు కట్టలేక, జబ్బు పడితే డాక్టర్‌కు చూపించుకోలేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రస్తుతం పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచడానికి పుంగనూరు షాప్ యజమానులు మానవతా దృక్పథంతో ఆలోచించి చర్చించి న్యాయమైన కూలి రేట్లు పెంపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈరోజు జరిగిన ముఖ్యుల సమావేశంలో పుంగనూరు స్టీల్, సిమెంట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు ఎం. వెంకటేష్, ఏ. రామనాథ్, టీ .రాము, పుంగనూరు పట్టణ సిపిఐ నాయకులు రామమూర్తి, శ్రీరాములు, చిత్తూరు జిల్లా డి హెచ్ పి ఎస్ నాయకులు పి .గజేంద్రబాబులు,కమలమ్మ లు పాల్గొన్నారు.

విగ్రహాలు క్షేమం

కాణిపాకం ఆలయ అభివృద్ధికి సహకరించడంతోనే నాపై ఆరోపణలు

- ఉప ప్రధాన అర్చకులు సోమశేఖర్

విశాలాంధ్ర ఐరాల: సోమలకు చెందిన విజయలక్ష్మి అనే దాతరాలు మంగళవారం మీడియా ద్వారా నాపై చేసిన ఆరోపణలు అవాస్తమని మణికంతేశ్వర స్వామి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఉప ప్రధాన అర్చకులు సోమశేఖర్ అన్నారు. మంగళవారం సాయంత్రము కాణిపాకం మణికంతేశ్వర స్వామి ఆలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమలకు చెందిన విజయలక్ష్మి అనే దాతరాలు రేకులతో తయారుచేసిన లక్ష్మీ విగ్రహం శివాలయంలో పెట్టి, నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు లక్ష్మీ పూజ నిర్వహించడానికి అక్కడ ఉంచి వెళ్లిపోయింది. రాహు కేతు పూజకు వెండి కిరీటం విరాళం ఇచ్చింది. దానికి కూడా ఎంఆర్ నా దగ్గర ఉంది అని అన్నారు. అలాగే శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ప్రధానాలయంలో సరస్వతి విగ్రహం ఇచ్చిన మాట కూడా దానిలో నాకు ఎలాంటి సంబంధం కాణిపాక దేవస్థానంలో సిల్వర్ కానీ, బంగారు గాని వంటి విలువైన ఆభరణాలకు మాత్రమే రసీదు పంచలోహాలకు రేకులకు రసీదులు ఇవ్వడం లేదని స్పష్టం చేశారు. విజయలక్ష్మి ఇచ్చిన లక్ష్మి విగ్రహానికి పూజలు చేసి భక్తులకు దర్శనం కల్పిస్తున్నాను. అంతేకాకుండా నాకు ప్రధాన ఆలయంలో ప్రధాన అర్చకులు పోస్టు వస్తుందని ఓర్వ లేకుండా కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.దాత విజయలక్ష్మి దగ్గర నగదు రూపంలో ఒక రూపాయి కూడా నేను కాణిపాకం ఆలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా తన వంతు సుమారు 20 సంవత్సరాలుగా తన వంతు దాతల ద్వారా విరాళాలు ఇప్పించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నానని రాహు కేతు మండపంలో ఫ్రీ సర్వీస్ చేస్తున్న ఒక వ్యక్తిని తొలగించడం కారణంగా ఇతనే ఫిర్యాదు నాపై చేసి నాపై తప్పుడు ఆరోపణలు చేసి నా మనోభావాలను దెబ్బతీస్తున్నారు. విజయలక్ష్మిని దాతలు పూర్ణచంద్రరావు కార్య నిర్వహణ అధికారిగా ఉండే సమయంలో లక్ష రూపాయలు విరాళం కట్టి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండో రోజు లక్ష్మి విగ్రహం అలంకరణకు సొంత ఖర్చులతో పెట్టుకొని అనుమతి కూడా ఇవ్వడం వాస్తవం. అయితే విజయలక్ష్మి ఆలయానికి ఉభయదారురాలు కాదు. 14 గ్రామాలు మాత్రమే ఉభయదారులనీ ఉప ప్రధానార్చకులు సోమశేఖర్ అన్నారు. దాత విజయలక్ష్మి కి అనుమానాలు ఉంటే నన్ను నేరుగా సంప్రదించాలని కోరారు.

నాలుగు ఐసీడీఎస్ ప్రాజెక్టుల రద్దు

- చిన్నగొట్టిగల్లు, తొట్టంబేడు, కార్వేటినగరం, బంగారుపాళెం కేంద్రాల మూత

విశాలాంధ్ర-తొట్టంబేడు: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నాలుగు ఐసీడీఎస్ ప్రాజెక్టులను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సీడీపీవో పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఇలా చేయాల్సి వచ్చిందని ప్రభుత్వం చెబుతోంది. రద్దు చేసిన ప్రాజెక్టుల్లో తొట్టంబేడు, చిన్నగొట్టిగల్లు, కార్వేటినగం, బంగారుపాళెం ఉన్నాయి. ఈ ప్రాజెక్టులను రద్దు చేయడం పట్ల అంగన్ వాడీ కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సంబంధించి వివరాలు పరిశీలిస్తే...మహిళాశిశుసంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో జిల్లాలో ఐసీడీఎస్ పర్యవేక్షణలో వున్న సీడీపీవో కేంద్రాల పరిధులను పునర్వ్యవస్థీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత బుధవారమే ఈ మేరకు జీవో జారీ అయినా తాజాగా ప్రభుత్వ గెజిట్ లో పొందుపరుస్తూ ఆశాఖ ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర ఆదేశాలు జారీ చేశారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ అనంతరం ఒకే ఐసీడీఎస్ పరిధిలోని సీడీపీవో కేంద్రాలు కొన్ని ఇతర జిల్లాల పరిధుల్లోకి.. అందులో మళ్లీ వేర్వేరు రెవెన్యూ డివిజన్ల లోకి వెళ్లిపోయిన కారణంగా తలెత్తుతున్న పాలనాపరమైన ఇబ్బందులను అధిగమించడం కోసం వాటి పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలతోపాటు పర్యవేక్షి స్తున్న సీడీపీవో కేంద్రాలకు కొత్త పరిధులను ఏర్పాటు చేశారు. దాంతో సీడీపీవో కేంద్రాలన్నీ ఒకే జిల్లాకు, అందులోని మండలాలన్నీ ఒకే రెవెన్యూ డివిజనుకు చేరేలా ఈ మార్పులు చేశారు. ఫలితంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కొనసాగిన చిన్నగొట్టిగల్లు, తొట్టంబేడు, కార్వేటినగరం, బంగారుపాళెం సీడీపీవో కేంద్రాలను రద్దు చేశారు. చిన్నగొట్టిగల్లు సీడీపీవో కేంద్ర పరిధిలోని చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాలెం మండలాలను తిరుపతి జిల్లాకు... కేవీపల్లె, పీలేరు మండలాలను అన్నమయ్య జిల్లాకు బదలాయించగా మిగిలిన కేంద్రాల్లోని మండలాలను తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో వేర్వేరు సీడీపీవో కేంద్రాలకు సర్దుబాటు చేశారు. ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో 11 సీడీపీవో కేంద్రాల పరిధిలో మొత్తం 2,420 అంగన్వాడీ కేంద్రాలను (ఇందులో 625 మినీ అంగన్వాడీ కేంద్రాలున్నాయి) పునర్వ్యవస్థీకరించారు. తాజా పునర్వ్యవస్థీకరణ అనంతరం వెంకటగిరి సీడీపీవో కేంద్రం పరిధిలోకి డక్కిలి, వెంకటగిరి, బాలాయపల్లి మండలాలను (261 అంగన్వాడీ కేంద్రాలు).కోట కేంద్రం పరిధిలోకి వాకాడు, కోట, చిట్ట మూరు (227 కేంద్రాలు). గూడూరు పరిధిలోకి గూడూరు, చిల్లకూరు (279). నాయుడుపేట పరిధిలోకి ఓజిలి, నాయుడుపేట, పెళ్లకూరు (216)... సూళ్లూరుపేట పరిధిలోకి దొరవారిసత్రం, సూళ్లూరుపేట, బుచ్చినాయుడుకండ్రిగ (204)..సత్యవేడు పరిధిలోకి వరదయ్యపాలెం, సత్యవేడు, తడ (181). పిచ్చాటూరు పరిధిలోకి తొట్టంబేడు, నాగలాపురం, పిచ్చాటూరు, కేవీబీపురం, నారాయణవనం (279). శ్రీకాళహస్తి పరిధిలోకి రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి (263)... పుత్తూరు పరిధిలోకి రామచంద్రాపురం, వడమాల పేట, పుత్తూరు (186)... తిరుపతి రాస్ పరిధిలోకి తిరుపతి మున్సిపాలిటీ, రేణిగుంట ఎస్ఏడబ్ల్యూసీఎస్, తిరుపతి గ్రామీణ పరిధిలోని 10 కేంద్రాలు (121).. చంద్రగిరి పరిధిలోకి ఎర్రావారిపాళెం, చిన్న గొట్టిగల్లు, పాకాల, చంద్రగిరి, తిరుపతి రూరల్ మండలాలను (277 కేంద్రాలు) చేర్చారు. కాగా ఉమ్మడి చిత్తూరు జిల్లాకు సంబంధించి పిచ్చాటూరు సీడీపీవో పరిధిలోని విజయపురం, నింద్ర మండలాలు చిత్తూరు జిల్లాకే పరిమితం కాగా పిచ్చాటూరు మండలం మాత్రం తిరుపతి జిల్లాకు చేరింది. అలాగే పులిచెర్ల సీడీపీవో పరిధిలోని పాకాలను తిరుపతి జిల్లాలో చేర్చగా.. పులిచెర్ల మాత్రం చిత్తూరుకు పరిమితమైంది. ఇక పంగనూరు సీడీ పీవో పరిధిలోని రామసముద్రం అన్నమయ్య జిల్లాకు బదిలీ కాగా... పెద్దపం జాణి, పుంగనూరు మండలాలు యథాతథంగా చిత్తూరు పరిధిలోకి చేరాయి. కాగా శ్రీకాళహస్తిలో ఒక భాగంగా ఉన్న తొట్టంబేడు ఐసీడీఎస్ కార్యాలయాన్ని 40కి.మీ.కు పైగా ఉన్న పిచ్చాటూరుకు మార్పు చేయడం అంగన్ వాడీ సిబ్బంది జీర్ణించుకోలేక పోతున్నారు. తొట్టంబేడును శ్రీకాళహస్తిలో కలపాలని వారు కోరుతున్నారు.

రేషన్ బియ్యం లారీ పట్టివేత

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు వైపు నుండి బెంగుళూరుకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం లారీని మంగళవారం పోలీసులు దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. ఈ సంద ర్భంగారూరల్‌పోలీస్.స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గూడూరు పట్టణ సమీపంలో తనిఖీలు నిర్వహిస్తుండగా రేషన్ బియ్యం లారీని స్వాధీ నంచేసుకున్నామన్నారు. అలాగే లారీలో ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలి పారు. నిబంధనలు ఉల్లంఘించి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమా వేశంలోరూరల్ సీఐదశరధరామారావు,ఎస్ఐబ్రహ్మానాయుడు,రాజు,పలువురుసిబ్బందిపాల్గొన్నారు.

కన్న తల్లిదండ్రులను ఇంటి నుంచి గెంటేసిన కసాయి కొడుకు

పోలీసులను ఆశ్రయించిన వృద్ధ దంపతులు... తమకు న్యాయం చేయండి అని వేడుకోలు

విశాలాంధ్ర - చంద్రగిరి : నవ మాసాలు మోసి కనిపించి చదువులు నేర్పించి మంచి ఉద్యోగం వచ్చే విధంగా ప్రయత్నంచేసి కష్టపడిన ఆ తల్లిదండ్రులను వృద్ధాప్యంలో జాగ్రత్తగా చూసుకోవాల్సిన కన్నా కొడుకే వారిని ఇంట్లోంచి బయటికి గెంటేసిన ఘటన చంద్రగిరి మండలం కొట్టాల గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.తిరుపతి జిల్లా, చంద్రగిరిలో వృద్ధ దంపతులను అర్ధరాత్రి ఇంటి నుంచి వెళ్లగొట్టారు కొడుకు, కోడళ్లు.. గ్రామస్తులు ఆశ్రయం కల్పించడంతో ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొటాల గ్రామానికి చెందిన చెంగల్రాయులు, నాగభూషణమ్మ ఇద్దరు కొడుకులు ఉన్నారు. పెద్ద కుమారుడు యోగానంద బ్యాంకులో పనిచేస్తున్నాడు. చిన్న కుమారుడు దేవరాయులు నెల్లూరు లో ఉంటున్నాడు. పెద్ద కుమారుడు యోగానంద బ్యాంకులో లోన్ తీసుకోవాలని చెప్పి అక్రమంగా ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించుకు న్నాడు. అప్పటి నుంచి వృద్ధ దంపతుల పై చిత్రహింసలకు గురిచేస్తున్నారు. సోమవారం రాత్రి భోజనం చేస్తుండగా వాళ్లను ఇంటి నుంచి వెళ్లగొట్టి తాళాలు వేశాడు. దీంతో గ్రామస్తులు రాత్రి ఆశ్రయం కల్పించారు. ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకుని ఫిర్యాదు చేశారు. కష్టపడి ఇళ్లు కట్టి కొడుకు ఉద్యోగం తీయిస్తే ఇంటి నుంచి వెళ్లగొట్టారని దంపతులు కన్నీటి పర్యంతమయ్యారు. తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

వినియోగదారుల నుంచి దోసుకుంటున్న గ్యాస్ ఏజెన్సీ

గ్యాస్ నికర ధర రూ.1089.. విక్రయించేది రూ..1150

ఇప్పుడు అదనంగా కస్టమర్ సర్వీస్ ఛార్జీ పేరుతో మరో రూ. 236

లబోదిబోమంటున్న వినియోగదారులు - అడిగిన వారిపై దాడులు చేసే ప్రయత్నం...

విశాలాంధ్ర -చంద్రగిరి : ప్రభుత్వం తరచుగా గ్యాస్ సిలిండర్లు పెంచుతుంది.. సిలిండర్ 1089 రూపాయలకు విక్రయించాల్సి ఉండగా, రూ 1150లకు వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం గ్యాస్ కస్టమర్ సర్వీస్ ఛార్జింగ్ పేరుతో ప్రతి వినియోగదారుల నుంచి మరో రూ. 236 ఆదనంగా ముక్కు పిండి వసూలు చేస్తున్నారు చంద్రగిరి లోని సాయి బాలాజీ ఏజెన్సీ యాజమాన్యం. దీంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రగిరి మూలస్థాన ఎల్లమ్మ ఆలయం సమీపంలో సాయి బాలాజీ హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ ఉంది. ప్రభుత్వం 15 కిలోమీటర్ల వరకు ఉచిత సరఫరా చేయాలని నిబంధన పెట్టింది. అయితే ప్రభుత్వ నిబంధనలను పక్కన పెట్టిన గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం వారికి ఇష్టం వచ్చిన ధరలకు విక్రయిస్తున్నారు. ఐదు కిలోమీటర్ల లోపే ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు గ్యాస్ను వెక్కిరిస్తామని, ఆరో కిలోమీటర్ నుంచి ట్రాన్స్పోర్టింగ్ చార్జ్ చెల్లించాలంటూ వినియోగదారుల నుంచి ఒక్కో సిలిండర్కు 60 రూపాయలు పైగా వసూలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్ ధర రూ1080 నుంచి 1090 రూపాయలు వరకు ఉంటుంది అయితే వినియోగదారుల నుంచి ఒక్కో సిలిండర్ కు 1150 రూపాయలు వసూలు చేస్తారు. ఇదేమని అడిగితే వారిపై దౌర్జన్యానికి పాల్పడతారు.

కస్టమర్ సర్వీస్ ఛార్జ్...:ఇదిలా ఉండగా ప్రతి వినియోగదారి దగ్గర నుంచి కస్టమర్ సర్వీస్ ఛార్జి పేరుతో 236 రూపాయలు వసూలు చేస్తున్నారు. గ్యాస్ ఏజెన్సీ నుంచి ఓ వ్యక్తి వచ్చి మీ హెచ్పి గ్యాస్ బుక్ ఇవ్వండి.. చెక్ చేయాలి... అంటూ వినియోగదారులు అడుగుతూ వారికి మాయమాటలు చెప్పి 236 రూపాయలను వారి నుంచి తీసుకుంటున్నారు. ఇదేమైనా అడిగితే కంపెనీకి కట్టాలని చెబుతున్నారు. ప్రభుత్వ నుంచి ఏదైనా ఉత్తర్వు ఉందా అని అడిగితే... ప్రభుత్వంతో మాకు పనిలేదు.. మా కంపెనీ చెప్పింది... మేము వసూలు చేస్తున్నాము. కట్టకపోతే గ్యాస్ ఇచ్చేది లేదు... అంటూ కంపెనీ ప్రతినిధులు వినియోగదారులను బెదిరిస్తున్నారు.

దీంతో వినియోగదారులు చేసేది లేక 236 రూపాయలు చెల్లిస్తున్నారు.ప్రభుత్వం మాకేం చెప్పలేదు:కస్టమర్ సర్వీస్ ఛార్జి పేరుతో వినియోగదారుల నుంచి డబ్బులు వసూలు చేయాలని ప్రభుత్వం మాకు ఏమి చెప్పలేదు. హెచ్.పీ గ్యాస్ కంపెనీ మాత్రం ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న వినియోగదారులకు తనిఖీ చేయాలని నిబంధన పెట్టింది. ఈ నిబంధన మేరకే తనిఖీలు చేస్తున్నాం. ఎంత వసూలు చేస్తారో నాకు తెలియదు. కంపెనీ తరపున వచ్చిన వారు మాత్రం వినియోగదారుల వద్దకు వెళుతున్నారు. ఇకపోతే గ్యాస్ సిలిండర్ ట్రాన్స్పోర్ట్ ఐదు కిలోమీటర్ల వరకే ఉచితం. ఆపైన ట్రాన్స్పోర్ట్ చార్జీలు వినియోగదారులు చెల్లించాల్సిందే.కుసుమ కుమారి, సాయి బాలాజీ గ్యాస్ ఏజెన్సీ.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

సుస్థిరఅభివృద్ధి సర్వేకి సహకరించండి: డిఆర్ఓ,జడ్పి సిఈఓ

విశాలాంధ్ర - చిత్తూరు: సుస్థిర అభివృద్ధి కోసం జరుగుతున్న సర్వే కి ప్రజలు అందరూ సహకరించి సక్రమంగా జరిగేటట్లు చూడాలని అత్యంత బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా రెవె న్యూ అధికారి ఎన్. రాజశేఖర్, జిల్లా పరిషత్ సీఈవో ప్రభాకర్ రెడ్డిలు అన్నారు. మంగళవారం సర్వే జరుగుతున్న యాదమరి, చిత్తూరులోని గాయత్రి నగర్ ప్రాంతాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన, అనీమి యా, 15 నుంచి 49 వయస్సు లోపల గల గర్భిణీ మహిళలు, ఆసుపత్రులలో ప్రసవం పొందిన మహిళలు, ఇమ్యునైజేషన్, టీబి వ్యాధులకు సంబం ధించి జరుగుతున్న ఈ సర్వే ప్రకారం వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారి వివరాలు సేకరిం చినట్లయితే వారికి సరైన మందులు ఇచ్చే అవకాశం ఉంటుందని అందువల్ల ఈ సర్వేలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. సర్వే చేసిన వివరాలకు సంబంధించి ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలతోమాట్లాడుతూఈ సర్వే కార్యక్రమంలో సమగ్ర సమాచారాన్ని అందించాలని సూచించారు.

సత్య సాయి సేవా సమితిచే మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర - చిత్తూరు: శ్రీ సత్య సాయి సేవా సమితి చే మెడికల్ క్యాంపు నిర్వహించామని ఆర్గనై జేషన్ జిల్లా ప్రెసిడెంట్ ఎస్ మధు సూధనం, కన్వీనర్ శేషనారాయణ లు తెలిపారు. మంగళవారం జరిగిన ఉచిత మెడికల్ క్యాంప్ శ్రీ దేవి స్కూల్లో డాక్టర్ హరిచరన్ విద్యార్థులకు డెంటల్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి వారికి సూచనలు సలహాలు అందించారు, ఈ కార్యక్రమంలో దేవి ఇంగ్లీష్ మీడియం, ప్రిన్సిపల్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈకార్య క్రమంలోసత్యనారాయణ,పాండురంగ,జిల్లా సమన్వయ కర్తలు, భక్తులు పాల్గొన్నారు

ఉచిత పశువైద్య శిబిరం

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని శక్తి పేట పంచాయతీకి చెందిన అజ్జపల్లి లో మంగళవారం పశు వైద్యాధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది బూటాక్స్ నట్టల నివారణ మందు ప్రథమ చికిత్సలు గర్భకోశ వ్యాధులు లంపి వైరస్ గాలి కుంటి వ్యాధులు మొదలైన వ్యాధులు గురించి రైతులకు అవగాహన కల్పించారు పశువులకు ఏ చిన్న జబ్బు చేసిన వైద్యాధికారిణి సంప్రదించాలని ఆయన అన్నారు దాదాపు 300 పశువులకు పైగా శిబిరానికి వచ్చాయి ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వైద్య సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

24న ద్విచక్రవాహనాలు వేలం

విశాలాంధ్ర -కార్వేటినగరం: ఈ నెల 24న ద్విచక్రవహనాలు వేయడం జరుగుతుందని ఎస్.ఐ దస్తగిరి తెలిపారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్.ఐ మాట్లాడుతూ అక్రమంగా సారా తరలిస్తూ పోలీసులు దాడుల్లో పట్టుబడిన 9 ద్విచక్రవా హనాలను ఈ నెల 24వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు పోలీస్ స్టేషన్ ఆవరణంలో వేలం వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆశక్తి కలిగిన వారు. ముందస్తు ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు.

బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: బంగారమ్మ జాతరను పురస్కరిం చుకుని మొదటి మంగళవారం కావడంతో ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని సుప్ర భాత సేవతో మేల్కొలిపి పాలు, పెరుగు, పసుపు, చందనం, తేనే, నారికేళీ జలాలు వంటి సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేకంగా అభిషేకించారు. అలాగే మహిళా భక్తులు అధిక తరలి వచ్చి పొంగళ్లు వండి, పిండి దీపాలతో నై వేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అదే విధంగా మొక్కులున్న భక్తులు వేపాకు చేత పట్టి తడిబట్టలతో అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షుడు రంగనాధమొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై , భక్తులు పలువురు పాల్గొన్నారు.

పళని మొదలిని సన్మానించిన ఆలయ కమిటీ

విశాలాంధ్ర -కార్వేటినగరం: కార్వేటినగరం అన్నపూర్ణ సామెత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం డాక్టర్ రేట్ పొందిన పళని మొదలిని ఆలయ కమిటీ సభ్యులు నడ్డింపల్లి యువరాజు, విజయ కుమార్ పిళ్ళే, శివప్రకాష్, పయణి, నాగేంద్ర, విక్రమ్, గురుమూర్తి, జయచంద్ర,తదితరులు పాల్గొన్నారు.

వేరే ప్రాజెక్టులో విలీనం చేయకండి

విశాలాంధ్ర- పాలసముద్రం : ఐసిడిఎస్ ప్రాజెక్టును కార్వేటి నగరం ప్రాజెక్టు నుండి నగిరి ప్రాజెక్టుకు మార్చడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ మంగళవారం నాడు మండలంలోని అంగన్వాడి సిబ్బంది తాసిల్దార్ బాబుకు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1991 వ సంవత్సరం నుంచి పాలసముద్రం మండలం కార్వేటి నగరం ప్రాజెక్టు క్రిందనే పనిచేస్తుందని ఉన్నట్టుండి దీనిని నగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు క్రిందకు మార్చడం ఎంతవరకు సమంజసం అని మాకు పూర్వం లాగే కార్వేటి నగరం కిందకే మార్చాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్తలు హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు

రామచంద్ర యాదవ్‌ను కలిసిన పూతలపట్టు నేతలు!

విశాలాంధ్ర - పుంగనూరు: ప్రముఖ పారిశ్రామికవేత్త బడుగు బలహీన వర్గాల నాయకులు బోడె రామచంద్ర యాదవ్ ను మంగళవారం రోజున జిల్లాలోని పూతలపట్టు నియోజవర్గం నుండి అనేకమంది కలవడం జరిగింది ఈ సందర్భంగా పూతలపట్టుండి వచ్చిన వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల వారికి ఎనలేని సేవలు అందిస్తున్న రామచంద్ర యాదవ్ కు మేమంతా అండగా ఉంటామని ఆయన వెంట మేము నడుస్తామని పేర్కొన్నారు జిల్లాలో ఈ కార్యక్రమం చేపట్టిన మేమం తా ఆయన వెంట నడిచి విజయవంతం చేయడం జరుగుతుందని తెలిపారు రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ నా వెంట నడుస్తామని ముందుకు వచ్చినటువంటి పూతలపట్టు నియోజక వర్గానికి చెందిన ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా అండగా ఉండడం జరుగుతుందని వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు.

దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి మహిళా కోలాట బృందం నూతనంగా ఏర్పాటు

విశాలాంధ్ర - పుత్తూరు: పుత్తూరు పట్టణ ప్రాంతంలో ఈ సందర్భంగా దళిత కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు డి మహేష్ కోలాట బృందం గురువు యన్ ముకుంద ఆధ్వర్యంలో పుత్తూరు అంబేద్కర్ సర్కిల్ నందు కోలాట ప్రదర్శనచేశారు కళాకారులకి అంబేద్కర్ సర్కిల్ నందు పూలవ ర్షంతో స్వాగతం పలికారు దళిత కుల పోరాట సమితి పుత్తూరు మండల సమితి గ్రామీణ ప్రాంతాల్లో కోలాటం బృందం చెక్కభజన బృందం డప్పు వాయిద్యాల బృందం మళ్లీ నేర్చుకోవడానికి ఆసక్తి ఎక్కు వ చూపుతున్నారని అన్నారు నేర్చుకున్న ప్రదర్శనను గ్రామంలో ప్రదర్శించడం గుడి దగ్గర ప్రదర్శిం చడం స్వచ్ఛందంగా చేస్తున్నారు ప్రభుత్వం కళాకారులను గుర్తించి కళాకారులు అందరికీ గుర్తింపు కార్డులు పింఛన్లు అందించాలని అన్నారు ప్రభుత్వం నుంచి అందిస్తున్న సంక్షేమ పథకాలు అందిం చాలని అన్నారు కళా ప్రదర్శన వాళ్ళ వృత్తిగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు తిరుమల తిరుపతి దేవస్థానం వారు కళాకారులను గుర్తించి కొండపైన ప్రదర్శన చేయడానికి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళా కోలాట బృందం నాయకురాలు ఎన్ ముకుంద(గురువు), ప్రభావతి ,మునెమ్మ, సుజాత ,మణెమ్మ దళిత హక్కుల పోరాట సమితి నాయకులు గోపి చంద్రశేఖర్ రవి రమేష్, కృష్ణారెడ్డి, సర్వనా షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



విశాలాంధ్ర - ఏర్పేడు : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని వక్తలు కొనియాడారు. మండల లోని పాపా నాయుడుపేట జిల్లా పరిషత్ హై స్కూల్లో గ్రంథాలయాల వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను పాపా నాయుడుపేట సర్పంచ్ మేకలత్తూరు లలితా కరుణాకర్, మాజీ సర్పంచ్ తంబ సుబ్రమణ్యం తదితరులు మంగళవారం సందర్శించారు. జడ్పీ హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు వై.జయకుమార్ రెడ్డి 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ఆవశ్యకత గురించి వారికి వివరించారు. స్పందించిన మాజీ సర్పంచ్ తంబ సుబ్రమణ్యం పుస్తక ప్రదర్శన దర్శిం చిన అనంతరం ప్రేరణ పొంది పుస్తక సేకరణతో తన వద్ద ఉన్న సుమారు 36 పుస్తకాలను పాఠశాల గ్రంథాలయానికి వితరణగా అందజేశారు. పుస్తకాలను పాఠశాలకు అందించిన మాజీ సర్పంచ్ తంబ సుబ్రహ్మణ్యం ఔదార్యంకు ప్రధానోపాధ్యాయులు వై. జయ కుమార్ రెడ్డి , ఉపాధ్యాయులు, ఉపాధ్యా యులు గ్రంథాలయ నిర్వహకురాలు జ్ఞాన రాధిక తంబ సుబ్రహ్మణ్యం కు ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వం నిరుపేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలి

- సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు

విశాలాంధ్ర - పలమనేరు: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అర్హత గల నిరుపేదలకు పలమనేరు సమీపంలోని కురవపల్లి వద్ద ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి స్థలాలను భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు ,పలమనేరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ఎం .సుబ్ర హ్మణ్యం, పలమనేరు పట్టణ సిపిఐ కార్యదర్శి బుర్ర మంజునాథ్ బాబు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు పి. గజేంద్ర బాబు, అం. ప్ర. వ్యవసాయ కార్మిక సంఘం పలమనేర్ నియోజకవర్గ కార్య దర్శి ఏ .గుర్రప్ప ,రామమూర్తి ల బృందం కాలనీలను పరిశీలించి లబ్ధిదారులతో కలిసి వాళ్ల కష్టాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న ఒక సెంటర్లో ఒక పేదవాడు గృహ నిర్మాణం చేపట్టాలన్న ప్రభుత్వం ఇస్తున్న 1 లక్ష 80,000 లో సిమెంట్కు 30 వేల రూపాయలు ఖర్చైతే ఉన్నటువంటి లక్ష 50 వేలు రూపాయలు కడగాలు వేయడానికి , మేస్త్రీ లకు సరిపోదని వాపోయారు ప్రభుత్వం ఇస్తున్న లక్ష 80 వేల రూపాయలు చాలక పోవడంతో చాలామంది లబ్ధిదారులు కడగాలివేసి ఇంటి నిర్మాణం చేపట్టక చెట్లు మొలసి పోయిందని ఇబ్బందులకు గురి అవుతున్నారు, మరి కొంతమంది కడగాలు వేయడానికి కూడా చేతిలో చిల్లిగవ్వలేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఇల్లు కట్టుకోవడానికి అప్పులు చేసి వడ్డీలు కట్టుకోలేక ఒత్తిడికి గురి అవుతున్నారని ఆవేదన చెందారు ఇలాంటి పరిస్థితుల్లో ఒక ఇంటి నిర్మాణానికి ప్రతి ఒక్క లబ్ధిదారునికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

ద్రావిడవర్సిటీలో పి.జి,యు.జి కోర్సుల ప్రవేశానికి నోటికేషన్ విడుదల

విశాలాంధ్ర - కుప్పం : ద్రావిడ విశ్వవిద్యాలయంలో 2022 - 23 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎం.ఎ కన్నడ, తమిళం కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఎం.ఎ కన్నడ, తమిళం కోర్సుల్లో చేరే విద్యార్థులు ఈ నెల 30వ తేదీలోపు వర్సిటీ వెబ్‌సైట్ లో సందర్శించి దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాలకు సంబంధించి 10 శాతం సీట్లను రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందని, ఆ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల్లో భాగంగా పీజీ డిప్లొమా, డిప్లొమా, సర్టిఫికేట్ కోర్సుల్లో చేరేందుకు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులైన బిఎ (హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్), బిబిఎ (కంప్యూటర్ అప్లికేషన్స్), బి.కామ్ (కంప్యూటర్ అప్లికేషన్స్) బి.ఎస్సీ (బయో టెక్నాలజీ, బాటనీ, కెమిస్ట్రీ, జువాలజీ), బి.ఎస్సీ (మ్యాథమెటిక్స్, స్టాటస్టిక్స్, కంప్యూటర్ సైన్స్), బిఎస్‌డబ్ల్యూ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హత కలిగిన విద్యార్థులు ఈ నెల 30వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 8331039620 కు లేదా వర్సిటీ డీన్ అకడమిక్ అఫైర్స్ కార్యాలయంలో సంప్రదించవచ్చని రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

పి.ఈ.ఎస్ ఆసుపత్రిలో అరుదైన బ్రెయిన్ ట్యూమర్ శస్త్ర చికిత్స విజయవంతం

విశాలాంధ్ర - కుప్పం: పి.ఇ.ఎస్ ఆసుపత్రి నందు అత్యంత అరుదైన బ్రెయిన్ ట్యూమర్ శస్త్ర చికిత్స ను సీనియర్ న్యూరో సర్జన్ డిపార్ట్మెంట్ ఆఫ్ యోగ, న్యూరోసైన్స్ హెడ్ డా. మయూర్ వి.కాకు ఆధ్వర్యంలో దిగ్విజయంగా నిర్వహించారు. బెంగళూరుకు చెందిన 72 ఏళ్ళ మహిళ 5 నెలలుగా నడవడంలో బ్యాలెన్స్ కోల్పోయి ఎడమ పాదం బలహీనంగా మారింది. ఇందుకు గాను బెంగళూరు తోపాటు అనేక ప్రాంతాలలోని వైద్యులను సంప్రదించిన ఉపయోగం లేక పోవడంలో చివరికి కుప్పం పి.ఇ.ఎస్ ఆసుపత్రి న్యూరో సర్జన్ ను కలవడంతో ఎం.ఆర్.ఐ స్కాన్ చేయబడింది ఇందులో 6సెం.మీ - 4.8సెం.మీ కణతిని గుర్తించబడినది అని, ఇలాంటి ఈ కణితి ముఖ్యమైన రక్తనాళాలలో చుట్టబడి ఉండడంతో రక్తనాళాలు దెబ్బతిన్నాయని, ఇలాంటి స్థితిలో రోగి కోమా లేదా మరణానికి దారి తీస్తుందని తెలియజేసారు. పి.ఇ.ఎస్ ఆసుపత్రి నందు అధునాతన వైద్య పరికరం "కాని ట్రాన్ అల్ట్రాసోనిక్ సర్జికల్ ఆస్పిరేటర్" ను ఉపయోగించి పూర్తి ట్యూమర్ ను తొలగించడం తో 4వ రోజు నుండే పూర్తి బ్యాలన్స్ తో తనంతటతానుగామహిళారోగినడవడం ప్రారంభించింది అని పీ.ఈ.ఎస్ ఆస్పత్రి యాజమాన్యం తెలిపారు. ఇలాంటి అధునాతన, అత్యాధునిక వైద్య పరికరాలు పి. ఇ.ఎస్ ఆసుపత్రి నందు ఏర్పాటు చేసి పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించుటకు సహకరించిన పి ఇ ఎస్ విద్యాసంస్థల చైర్మన్ డా. యం.ఆర్ దొరస్వామి, ఎం.డి. డా. సురేష్ ,ఎ.యం.డి.డా. రూప సురేష్ లకు న్యూరో సర్జన్ డా. మయూర్.వి.కాకు ధన్యవాదములు తెలియజేసారు. శస్త్ర చికిత్సకుసహకరించినమత్తువిభాగంవైద్యులు,ఓటి,నర్సింగ్,సిబ్బందికికృతజ్ఞతలు తెలియజేసారు.

ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతిభవనంను టీఎన్ఎస్ఎఫ్ సందర్శన

పలమనేరు - విశాలాంధ్ర: తెలుగుదేశం పార్టీ విద్యార్థి విభాగం తెలుగునాడు విద్యార్థి సమాఖ్య టిఎన్ఎస్ఎఫ్ తలపెట్టిన సంక్షేమ హాస్టల్లో పోరుబాట కార్యక్రమంలో భాగంగా పలమనేరు పట్టణంలోని స్థానిక వెనుకబడిన తరగతులకు సంబంధించి ఎస్సీ హాస్టల్ ను టిఎన్ఎస్ఎఫ్ నాయకులు హాస్టల్ ను పరిశీలించి హాస్టల్లో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని క్షేత్రస్థాయిలో హాస్టల్ సమస్యలను పరీక్షిస్తామని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు హామీ ఇవ్వడం జరిగింది.తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ సంక్షేమానికి హాస్టళ్లకు పెద్దపీట వేస్తూ అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లేవి నేడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ హాస్టల్స్ ను పట్టించుకునే నాధుడే కరువయ్యారు.జగనన్న వసతి దీవెన పథకం ద్వారా సంక్షేమ హాస్టల్లో ఉన్నటువంటి బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థిని విద్యార్థులకు కానీ కనీస అవసరాలు ఆహార విషయంలో నిర్లక్ష్యం త్రాగునీరు టాయిలెట్ సరిగ్గా లేకపోవడం హాస్టల్లో భోజనం విషయంలో అవకతవకలు పెండింగ్లో ఉన్న 27 కోట్లు బకాయిలు చెల్లించకపోవడం లైబ్రరీ వరండా రాష్ట్ర ప్రభుత్వం మార్పు అనే కార్యక్రమం ద్వారా ఎన్ని సంక్షేమ గురుకులను సందర్శించడం జరిగిందన్నారు.

కార్తీక బ్రహ్మోత్సవాలకు తిరుచానూరుకు కూరగాయల వితరణ

పలమనేరు - విశాలాంధ్ర :తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు కర్ణాటక రాష్ట్రం ఆంధ్ర సరిహద్దు ప్రాంతం నంగిలిలో నూతనంగా ఏర్పాటు చేసి శ్రీ వరసిద్ధి వినా యక స్వామి కూరగాయల మార్కెట్ నుండి 10 టన్నుల కూరగా యలను తిరుమల తిరుపతి దేవస్థానం వారి వాహనంలో తిరుచా నూరు శ్రీ పద్మావతి అమ్మవారి నిత్యాన్నదాన పథకానికి తరలించారు. బ్రహ్మోత్సవాలకు విశేషంగా విచ్చేస్తు న్న భక్తులకు అన్నదానం కొరకు కూరగాయలను తరలిస్తున్నట్లు పలమనేరు కు చెందిన శ్రీవారి సేవకుడు కాపుపల్లి రవీంద్రారెడ్డి తెలిపారు. అలాగే మూడు టన్నుల కూరగాయలను కాణిపాకానికి తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నంగిలి మార్కెట్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న దుకాణాలకు 5వేలు జరిమానా

పలమనేరు - విశాలాంధ్ర: పలమనేరు మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు ప్లాస్టిక్ నిషేధం పై తనకి చేసి దుకాణంలో ఉన్న యజమానికి 5వేలు అపరాధం విధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులుపాల్గొన్నారు.

మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం

సగం కూడా హాజరు కాని సభ్యులు - అధికార పక్ష సర్పంచ్ విద్యుత్‌శాఖపై ధ్వజం

విశాలాంధ్ర- గంగవరం: ప్రతి మూడు నెలల కు జరగాల్సిన సర్వసభ్య సమావేశం మంగళవారం మొక్కుబడిగా జరిగింది. మండల సమావేశం ఎంపీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఎంపీపీ సభకు నస్కారం అని..... ఆశీ నులైనరు. తదుపరి అధికారులు తమ శాఖ నివేదికను సభకు చదివి వినిపించారు. విద్యుత్ శాఖ అధికారి మాట్లాడుతున్న సమయంలో మామడుగు సర్పంచి భాస్కర్ రెడ్డి విద్యుత్ శాఖ లో అక్రమాలు జరుగు తున్నాయని దీంతో రైతులు కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది ధ్వజమెత్తారు. ఏదీ ఏమైనా సర్వసభ్య సమావేశంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు సభకు హాజరై తమ ప్రాదేశిక నియోజకవర్గంలోని సమ స్యలు సభ దృష్టికి తీసుకొచ్చి వాటిని పరిష్కరించటానికి చర్యలు తీసుకోవాలి కానీ సభ్యులే సమావేశానికి హాజరు కాకపోవడం పలు విమర్శలకు దారితీస్తుంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు గ్రామాల్లోని సమస్యలు పరిష్కరిం చాలని మండల ప్రజలు కోరుతున్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఆవిష్కరణకు తరలిరండి



విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని హడాప్ట్ కోచింగ్ సెంటర్ నందు శ్రీ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ట్రస్టు సభ్యులు మంగళవారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు శరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా స్వతంత్ర సమరయోధుడు శ్రీ ఉయ్యాలవాడ నరసిం హారెడ్డి 15 అడుగుల కాంస్య విగ్రహం ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో పట్టణానికి సమీపాన ఉన్న బైపాస్ రోడ్డు సర్కిల్లో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ విగ్రహమును ఈనెల 24వ తేదీన గురువారం రోజున రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు తో పాటు రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకటమిధున్ రెడ్డి చిత్తూరు ఎంపీ రెడ్డప్ప తంబాలపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి రావడం జరుగుతుందని తెలియజేశారు విగ్రహ ప్రారంభోత్సవం అనంతరం బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమాన్ని కుల మతాలకతీతంగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరడం జరిగింది స్వతంత్ర సమరయోధుడు కావడంతో పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి త్రిమూర్తి రెడ్డి ఉప కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి కోశాధికారి మహిపాల్ రెడ్డి సభ్యులు పాల్గొన్నారు.

తల్లి బిడ్డ మృతిపై డిఎంహెచ్ఓ విచారణ

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని రాజుపేట పంచాయతీ యానాది కాలనీలో ఆదివారం రాత్రి లక్ష్మణ్ భార్య కృష్ణవేణి కవల పిల్లలకు జన్మనిచ్చి మృతి చెందిన సంఘటన మండలంలో కలకలం రేపింది. మంగ ళవారం చిత్తూరు జిల్లా డిప్యూటీ ఆరోగ్య వైద్యాధికారి హరినాథ్ రెడ్డి విచారణ చేపట్టారు. మొదట యానాదికాలలో మృతురాలి ఇంటి వద్ద విచారణ చేపట్టిన అనంతరం రామకుప్పం ప్రాథమిక ఆసుపత్రిలో ఆశా వర్కర్ ,ఏఎన్ఎం లను విచారించారు. మృతికి గల లోపాలు రక్తహీనత, గర్భం దాల్చినప్పటి నుంచి ఆరోగ్య పరీక్షలు చేసుకోక పోవడం, పలు సూచనలు, సలహాలు అవగాహన లేకపోవడం వల్ల మృతి చెందినట్లు తెలిపారు. అనంతరం దళిత సంఘాలు మృతిచెందినకుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘ టనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డి ఎం హెచ్ ఓ ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, దళిత నేతలు, మృతురాలి బంధువులు పాల్గొన్నారు.

సదరన్ సర్టిఫికెట్ల పరిశీలన సమగ్రంగా చేపట్టాలి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: దివ్యాంగుల సదరన్ సర్టిఫికెట్ల పరిశీలనను సమగ్రంగా చేపట్టాలని ఎంపీడీవో సుగుణమ్మ అన్నారు. పులిచెర్ల మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం సదరన్ సర్టిఫికెట్ల పరిశీలనను ఎంపీ డీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో 774 మంది దివ్యాంగులకు సదరన్ సర్టిఫికెట్లు ఉన్నాయని, కార్యదర్శులు దివ్యాంగుల ఇంటి వద్దకు వెళ్లి సమగ్రంగా పరిశీలించి దివ్యాంగుల శాతాన్ని నమోదు చేయాలన్నారు. దివ్యాంగుల సర్టిఫికెట్ల పరిశీలన అనంతరంఆన్లైన్‌లో నమోదు చేయాలని ఎలాంటి జాప్యం లేకుండాసకాలంలోపూర్తిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శులు ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మండల విద్యాశాఖాధికారి మోహన్ రెడ్డి మృతి

విశాలాంధ్ర - రామకుప్పం : మండల విద్యాశాఖాధికారి మోహన్ రెడ్డి మృతి చెందారు. సోమ వారం రాత్రి గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు ఉపాధ్యాయ మండల విద్యాశా ఖాధికారి కార్యాలయ సిబ్బంది తెలిపారు. మంగళవారం తిరుపతి జిల్లా చంద్రగిరి లో పార్థవ దేహానికి వారి కుటుంబ సభ్యులు దహన క్రియలు నిర్వహిస్తారన్నారు . మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠ శాలల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రీన్ వ్యాలీ పబ్లిక్ స్కూల్లో విద్యార్థిని, విద్యార్థులు ఆయన చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులు మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ బడుల్లో మంచి విద్యాబోధన ఉండాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరిని చైతన్య పరిచారన్నారు. అటువంటి విద్యాశాఖ అధికారి ని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు.

బైరెడ్డిపల్లె బైపాస్ రోడ్డుకు మోక్షం ఎప్పుడు?

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లె : బైరెడ్డిపల్లి బైపాస్ రోడ్డుకు మోక్షం ఎప్పుడు అని బైరెడ్డిపల్లి మండల ప్రజలు కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా బైరెడ్డిపల్లి నుండి దేవ దొడ్డి కి సమీపం వరకు బైపాస్ రోడ్డు నిర్మాణానికి 70 కోట్ల రూపాయలు మంజూరైనట్లు పత్రికల ద్వారా ప్రకటన వెలువ డింది. ఈ ప్రకటన వెలువడి సుమారు ఆర్నెల్లు అవుతున్నప్పటికీ రోడ్డుకు సంబంధించిన టెండర్ ప్రక్రియ, రోడ్డు మ్యాప్ ప్రకటించకపోవడం పట్ల ప్రజల్లో ఆందోళన మొదలైంది. బైరెడ్డిపల్లి కుప్పం -క్రిష్ణగిరి ప్రధాన రహదారికి మధ్యలో ఉండటం వల్ల ఇక్కడ తరచూ ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. అదేవిధంగా బెంగళూరుకు లింకు రోడ్డు నాలుగు రోడ్ల వరకు ఉండడంవల్ల ట్రాఫిక్ ఎక్కువ అవుతుంది. బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే ట్రాఫిక్ సమస్య తగ్గడమే కాకుండా, ప్రమాదాలు కూడా తగ్గే అవకాశం ఉంది. ఇక నైనా సంబంధిత జిల్లా అధికారుల స్పందించి బైపాస్ రోడ్డు నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా కుప్పం మినీ అండ్ టెంపో డ్రైవర్ యూనియన్ ప్రారంబోత్సవం

విశాలాంధ్ర - కుప్పం: బైపాస్ రోడ్డు నందు మంగళవారం కుప్పం మినీ అండ్ టెంపో డ్రైవర్ యూనియన్ ను సభ్యులు ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి పలమనేర్ ఆర్ టి ఓ మధు సూదన్, అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్సై శివకుమార్ ప్రారంభోత్సవం సందర్భంగా అతిథులుగా పాల్గొ న్నారు. షాది మొహాల్ నందు నిర్వహించిన సమావేశం లో వారు ప్రసంగిస్తూ డ్రైవర్లు, వాహనదా రులకు పాటించాల్సిన నియమ నిబంధనలను, సూచనలు వివరించారు. ఈ సందర్భంగా యూనియన్ లీడర్ సంతోష్ మాట్లాడుతూ ఇంతకుముందు కుప్పంలో యూనియన్ లేకపోవడంతో మా లారీ డ్రైవర్లకు ఏదైనా సమస్యలు వస్తే ఎవరు పట్టించకపోవడంతో కుప్పం లారీ ఓనర్ అండ్ డ్రైవర్ అందరూ ఏకమై యూనియన్ ప్రారంభించినాము అని, ఇకపై మేమంతా కలిసి కట్టుగా ఉంటాం అని, డ్రైవర్లకు లారీ ఓనర్లకు సమస్య వస్తే యూనియన్ తరపున అండగా నిలుస్తూ అందు బాటులో ఉంటాం అని యూనియన్ లీడర్ సంతోష్ తెలిపారు. అనంతరం షాది మహల్ దగ్గర నుండి కుప్పం పాతపేట చెరువు కట్ట వరకు టెంపో వాహనాలు, మినీలారీలు, లారీలతో భారీగా ర్యాలీ నిర్వహించారు.

బైరుపల్లి పంచాయతీలో చేపల చెరువుల వేలం..

విశాలాంధ్ర - వి.కోట : మండల పరిధిలోని బైరుపల్లి పంచాయతీ లోని చెరువులలో మత్స్య ఫలసాయం అనుభవించుకొనుటకు చెరువులను వేలం నిర్వహించనున్నట్లు సర్పంచ్ నీలమ్మ, పంచాయతీ కార్యదర్శి గౌస్ బాషా లు తెలిపారు. గురువారం ఉదయం పది గంటలకు స్థానిక సచివాలయం లో బైరుపల్లి చెరువు, యాదకుంట చెరువు, చేపలవానికుంట, పరకలకుంట చెరువులకు వేలం వేయనున్నట్లు తెలిపిన సర్పంచ్ నీలమ్మ వేలంలో పాల్గొనే వారు డిపాజిట్ కింద రూ, 3000 లు చెల్లించి ఏడాది కాలం 1432 మత్స్యఫలసాయం అనుభవించుకొనుటకు వేలం పాడుకోవాలన్నారు. హెచ్చు పాటదారుడు వేలం దక్కించుకున్న వారం రోజుల లోపు పూర్తి డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

పూర్తయిన ఏర్పేడు కలుజు కాలువ పనులు: వీధులకు తప్పిన ముంపు ప్రమాదం

విశాలాంధ్ర - ఏర్పేడు : మండల కేంద్రమైన ఏర్పేడు చెరువు నిండితే కలుజు నీరు ప్రవహించే రెండు కాలువలు ద్వారా నీరు పొంగి వీధుల్లోకి వస్తూ ఉండే ప్రమాదం ఏర్పేడు పంచాయతీ ప్రజలకు తప్పింది. సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య ఆధ్వర్యంలో ఏర్పేడు చెరువు కలుజు వద్ద నుంచి గాండ్లవీధి చివరివరకు ఉన్న ఒక కలుజుకాలువకలుజు వద్ద నుంచి వెంకటగిరి మార్గంలోని పెద్ద కల్వర్టు వరకు మరో కాలువ పనులను శివయ్య పూర్తి చేశారు. గ్రామస్తులు చెత్తాచెదారం వ్యర్థ పదార్థాలను గ్రీన్ అంబాసి డర్లకు అందించాలని కాలువలో వేసి కాలువ పూడ్చొద్దని ఆయన గ్రామస్తులకు సూచించారు. ఏర్పేడు చెరువు నుంచి వెళ్లే రెండు కాలువలు పూడిక తీయడం పట్ల గ్రామస్తులు శివయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

వైయస్సార్ బీమా అందజేత

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం అయ్యావాండ్ల పల్లెలో సుధాకర్ మంగళ వారం అనారోగ్యంతో మృతి చెందాడు. దహన క్రియలకు గాను వైయస్సార్ బీమా పథకం కింద తక్షణసాయంగా అతని భార్య విజయ కుమారి కి రూ 10,000 అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పోకల చంద్ర, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డప్ప, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల స్థాయిలో సైన్స్ విజ్ఞానిక ప్రదర్శన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీసరస్వతీబాయి పురపాల కోన్నత పాఠశాల జె.ఆర్. వీధి పాఠశాల నందు పాఠ శాల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని శ్రీకాళ హస్తి ఎంఇఓ ఆర్.భువనేశ్వరి మంగళవారం ప్రారంభిం చారు. ఈ కార్యక్రమం నందు విద్యార్థుల చేత ప్రదర్శిం చబడిన 100 ప్రదర్శనలను స్థానిక పరి సరాల కాలుష్య నివారణ, ఎకో ఫ్రెండ్లీ, మెటీరి యల్స్, ఆరోగ్యం-పరిశుభ్రత, శాస్త్ర సాంకేతిక అం శాలు, పర్యావరణ, వాతావరణ మార్పులు, గణిత సం బంధిత అంశాల లో ప్రదర్శనలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఇఓ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక అశాలు, పర్యా వరణ సంబంధిత అంశాల పట్ల పిల్లలు అవగాహ నతో సమాజంలో మెళ కువలు కల్గి, ఉండాలని, పర్యావరణాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాల నందు నిర్వహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొని క్రమం తప్పక విద్యార్థులను పాఠశాలకు హాజరు కావలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు డి. బృందా దేవి, ఉపాధ్యాయులు ఆర్.గోపాల్, సి.పుష్పలత, మంజుల భార్గవి, సరస్వతి, సి. నాగరత్నమ్మ, ఆర్.భాస్కర్లు పాల్గొన్నారు.

సంక్షేమం జగనన్న కే సాధ్యం: ఎమ్మెల్యే



విశాలాంధ్ర - వి.కోట : రాష్ట్రంలో సంక్షేమ పాలన ఒక్క జగన్మోహన్ రెడ్డి కే సాధ్యమని ఎమ్మెల్యే ఎన్. వెంకటేగౌడ అన్నారు. మంగళ వారం గడపగడపకూ రెండో రోజు కార్యక్ర మంలో భాగంగా బోయచిన్నాగనపల్లి పంచాయతీ లో పర్యటించిన ఆయన ప్రతి ఇంటికి వెళ్లి చేరుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపాలనలో గత మూడు సంవత్సరాలుగా అందుతున్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మెన్ జి. శ్రీనివాసులు, ఎంపిపి యువరాజ్,వైస్ ఎంపిపి లక్ష్మణ్ రెడ్డి, డా, తమీం ఖాన్, సర్పంచ్ సులోచన జయప్ప, మండల కన్వీనర్ బాలగురునాథ్, అంజలీ నారాయణ స్వామి,, సింగిల్ విండో ఛైర్మన్ గోపిరెడ్డి, వి. కోట పంచాయతీ ఉప సర్పంచ్ ఎస్. ఎ. అక్మల్, సర్పంచులు దామోదర్, శ్రీనివాసులు, సుభాష్, ఎంపీడీవో బాలాజీ, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

భారీ స్థాయిలో అక్రమ మద్యం స్వాధీనం

విశాలాంధ్ర - గంగవరం:కర్ణాటక నుండీ అక్రమంగా తరలిస్తున్న మద్యమాన్ని గంగవరం పోలీసులు అదుపు లోకి తీసుకొన్నారు. మంగళవారం ఉదయం గంగవ రం సి.ఐ, ఏసీ ఐ లు తమసిబ్బందుతో వాహ నాలు తనికీ చేస్తుండగా అక్రమ మద్యం పట్టుబడింది. కర్ణా టక నుండీ చిత్తూరు కు బలో రా వాహనంలో 100 కేసులు (పదివేల టెట్రా పొకేటక్స్) మ ద్యం తరలిస్తున్నట్లు గుర్తించి అందులో ఉన్న ఏడు మందిని అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదుచేసి రిమాండుకు తరలించారు. కార్యక్రమంలో డీఎస్పీ సుధాకర్ రెడ్డి, రవి కుమార్, ఎస్ఐసుధకర్‌రెడ్డిపాల్గొన్నారు. డీఎస్పీసుధాకర్‌రెడ్డిగంగవరంపోలీసులనుప్రత్యేకంగాఅభినందించారు

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

భవననిర్మాణ కార్మికసంఘం

7వ జాతీయ మహాసభలును జయప్రదంచేయండి

- ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.మురళి

విశాలాంధ్ర - తిరుపతి: ఆల్ ఇండియా కాన్ఫెడరేషన్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ 7వ జాతీయ మహాసభలు నవంబర్ 26 నుండీ 28 తేదీల్లో రాజమండ్రిలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి మురళి పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం 11 గంటలకు బైరాగి పట్టెడలోని సిపిఐ కార్యాలయంలో ఏడవ జాతీయ మహాసభల వాల్ పోస్టర్స్ ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విడుదలచేశారు . ఈ సందర్భంగా పి.మురళి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం 1996లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో చట్టంచేసి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రతి నిర్మాణ సముదాయాల నుండి వన్ పర్సెంట్ సెస్ వసూలు చేసి దాని ద్వారా వచ్చిన సొమ్ముతో నిధిని ఏర్పాటు చేసి కార్మికులకు సక్రమంగా అమలు చేయాలని ఆ చట్టం చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు 29 వేల కోట్లు వాడుకున్నట్లు కాగ్ నివేదిక వెల్లడించింది. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా 1200 కోట్ల రూపాయలను ఇతర అవసరాలకు వాడుకొని కార్మికులకు తీరని ఇబ్బందులు పెడతా ఉన్నది. అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల మీద కక్ష కట్టి ఇసుక నూతన పాలసీ తీసుకొని వచ్చి ఇసుక కొరతను సృష్టించి పనులు లేకుండా చేసి కార్మికులందరినీ రోడ్లపాలు చేయడం అత్యంత దారుణం అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించు కోవ దానికి నవంబర్ 26 నుండి 28 వరకు జరిగే జాతీయ మహాసభల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే విధానాలపై సుదీర్ఘంగా చర్చించి దిశా దశ రూపకల్పన చేసి ముందుకు పోవడానికి ఈ మహాసభలు ఉపయోగపడతాయన్నారు. అందుకోసం జరుగుతున్న మహాసభలను ప్రతి భవన నిర్మాణ కార్మికుడు తమ భాధ్యతగా భావించి విధిగా పాల్గొని జాతీయ ఏడవ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే రాధాకృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ శ్రీరాములు, అధ్యక్షులు శీను ,ఎఐటియుసి నగర కార్యదర్శి ఎన్ డీ రవి , సిహెచ్ శివ చంద్రశేఖర్ రెడ్డి నాగరాణి రామచంద్రయ్య శీను భవన నిర్మాణ కార్మిక సంఘం నగర అధ్యక్ష కార్యదర్శులు హరి, రవి , చంద్ర బాబు ఆదం మేస్త్రి చంద్ర ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర- తొట్టంబేడు: తొట్టంబేడు మండలం రామ చంద్రపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంగళవారం వైసీపీ నాయకులు కలవగుంట భరత్ రెడ్డి నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు చేతిరా తలో కూడా నైపుణ్యత సాధించాలని సూచించారు. మంచి దస్తూరి ఉంటేనే మంచి మార్కులు కూడా సాధించవచ్చన్నారు. అనంతరం పాఠశా లలోని 1నుంచి 5వ తరగతి వరకు 75 మంది విద్యార్థిని, విద్యార్థులకు కాపీ రైటింగ్ బుక్స్‌తో పాటు పెన్సిళ్లు, పెన్నులు, చాక్లె ట్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. భరత్ రెడ్డిని పాఠశాల ఉపాధ్యా యులుతో పాటు గ్రామస్తులు ఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్ భాషా, విజయ్,రమేష్,వెంకటేష్,గోవిందు,శివ,భూపాల్ పాల్గొన్నారు.

ఆధార్ నమోదుసేవలను సద్వినియోగంచేసుకోండి: ఎంపీడీవో

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండల పరిషత్ కార్యాల యంలో నవంబర్ 23 నుంచి ప్రారంభం కానున్న ఆధార్ నమోదు సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎంపీడీవో విజయకుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ సత్యవేడు మండలంలోని ప్రజల సౌకర్యార్థం ఆధార్ నమోదు సేవలపై ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లా అధికా రుల ఆదేశాల మేరకు ఆధార్ నమోదుపై ప్రత్యేక డ్రైవ్ జరుగు తుందన్నారు. ఇందులో భాగంగానే నవంబర్ 23వ తేదీ మండలంలోని అలిమేలు మంగాపురం, అల్లప్పగుంట, జడేరి,కన్నవరం, మదనం బేడు, వెంకట్రాజులకండ్రిగ,ఆంభాకం,మధనంజేరి, పుదుకుప్పం ,దాసు కుప్పం, నవంబర్ 24వ తేదీ కాదర్వేడు,సిరణం బుదురు, సత్యవేడు, కాలమ నాయుడుపేట,నరసరాజుఅగ్రహారం,కొత్త మరుకు ప్పం, చిన్నఈటి పాకం,పెద్దఈటిపాకం, నవంబర్ 25వ తేదీ ఆరూరు, చేరివి, ఇరుగుళం, కొల్లడం,మల్లవారిపాలెం తూర్పు, పడమర, పివి పురం, రాజగోపాలపురం,రేపల్లెవాడ,వా నెల్లూరు తది తర సచివా లయ పరిధిలోని ప్రజలు ఆధార్ నమోదు సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నుంచి శుక్రవారం వరకుమూడురోజులుపాటు ఆధార్‌నమోదు ప్రత్యేకశిబిరంఉదయం9గంటలనుంచిసాయంత్రం నాలుగు గంటలకు కొనసాగుతుందన్నారు.

పందులు సంచరిస్తే కఠినచర్యలు :కమిషనరు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలో పందులు సంచరిస్తే కఠిన చర్యలుతీసుకుం టామని కమిషన రుబా లాజీ నాయక్‌హెచ్చరించారు. ఈమేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాళహస్తి పట్టణ పరిధిలో పందులు విపరీ తంగా సంచరిస్తున్నాయన్నారు. వీటి కారణంగా అం టువ్యాధులు ప్రబలే ప్రమాదముందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఆరోగ్యశాఖ వారి ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో పందులు సంచరించకుండా చర్యలుతీసుకుంటున్నట్లుఆయనతెలిపారు. బుధవారం నుంచిపురపాల కసంఘం పరిధిలో ఎక్కడా పందులు సంచరిం చడానికి వీలులేద న్నారు. పెంపకదారులు వీటిని పట్టణా నికి 10కి.మీ. దూరానికి తీసుకెళ్లాలన్నారు. ఇకపై పట్టణంలో పందులు సంచరిస్తే ప్రజారోగ్య చట్టం ప్రకారం చర్యలు తీసుకుం టామని ఆయన హెచ్చ రించారు. పట్టణ పరిశుభ్రతకుప్రతిఒక్కరూ సహకరించాలని బాలాజీనాయక్ కోరారు.

వాయు లింగేశ్వరుని సేవలో ఎంపీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరస్వామిని మంగళవారం తిరుపతి పార్లమెంటు సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి ఢిల్లీ లోని ఇన్వెస్ట్ ఇండియా కంపెనీ సీఈవో తదితర ప్రముఖులతో దర్శించుకున్నారు. వీరికి దక్షిణగోపురం వద్ద ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఈవో కేవీసాగర్ బాబు స్వాగతం పలికి దర్శన ఏర్పా ట్లు చేశారు.

రామాపురం వద్ద ఆక్రమణలను పరిశీలన

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి రూరల్: శ్రీకాళహస్తి మండలం రామా పురం వద్ద దళితుల పొలాల వద్ద ఆక్రమణకు గురైన దారిని మంగ ళవారం వీఆర్వో మునీశ్వరి పరిశీలించారు. రామాపురం వద్ద దళితుల భూముల్లోకి వెళ్లే దారిని ఆక్రమించారని సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపిన సంగతి తెలిసిందే. దీంతో రెవిన్యూ అధికారులు స్పందించారు. రామాపురం సమీ పంలో గల దళితులభూమి వద్దకు వెళ్లి ఆక్రమణలు పరిశీలించారు. దళితులకు న్యా యం చేస్తామని హామీ ఇచ్చారు. కాగా పరిశీ లనకు వెళ్లిన వీఆర్వో మునీశ్వరికి సీపీఐ నేతలు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి జనమాల గురవ య్య, మండల కార్య దర్శి మించల శివకుమార్, తొట్టంబేడు మండల కార్యదర్శి రుద్ర పాక శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి రొడ్డా గోపి, ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి ఏరియా కార్యదర్శి పి.గు రవయ్య, సి. రాజయ్య వై. శివయ్య తదితరులు పాల్గొన్నారు.

చిరంజీవికి అవార్డు రావడం ఎంతో ఆనందం

విశాలాంధ్ర -వెంకటగిరి : చిరంజీవికి ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ 2022 అవార్డు రావడం ఆనందంగా ఉందని శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ సంక్షేమ సేవా సంఘం .తిరుపతి జిల్లా వెంకటగిరి టౌను అధ్యక్షుడు తోట కృష్ణ య్య వారు ఈరోజు సమావే శమై మెగాస్టార్ శ్రీ చిరంజీవికి ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీఆఫ్‌ది ఇయర్ 20 22 పురస్కా రానికి ఎంపికైన సందర్భంగా శ్రీమెగాస్టార్ చిరంజీవి గారికి శ్రీకృష్ణ దేవ రాయ కాపు బలిజ సంక్షేమ సేవా సంఘం వెంకటగిరి వారు ఆయ న్ని ఘనంగా అభినం దించడం జరిగినది. రాష్ట్రంలో ఉండే మెగా స్టార్ అభిమానులకి ప్రపంచ వ్యాప్తంగా ఉండే మెగాస్టార్ అభి మానులకు ఈరోజు పండుగ లాం టి రోజు..కావున వెంకటగిరిలో ఉండే చిరంజీవి ఫ్యాన్స్ కి,పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌కి ,మెగాఫ్యామిలీ ఫ్యాన్స్ అందరికీ అభినందనలు తెలియజేయడమైనది.

చంద్రబాబు తీరు మార్చుకోవాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర -సూళ్లూరుపేట: తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తీరు మార్చుకోవాలని లేదంటే ఆయన రాష్ట్రం లో విపత్కర పరిస్థితులు ఎదురుకోవలసి వస్తుందని శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య విమర్శించారు , నారా చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని విమర్శించడాన్ని శాసనసభ్యులు ఖండించారు, మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయం లో జరిగిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు, రాష్ట్రాన్ని చంద్ర బాబు నాయుడు అప్పుల ఊబిలో పెట్టి వెళ్లాడని అయినా వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను ప్రజలకు అందిస్తూ ప్రజల మనస్సులో నిలిచి ఉన్నారని అన్నారు, తప్పు చేసే వారిని, అన్యాయం చేసే వారిని, సభ్యత లేకుండా నోటి దురుసుతో మాట్లాడే చంద్ర బాబు వంటి వారిని ఎదిరించి నిలదీయడం లో తప్పు లేదని ఆయన అన్నారు,చంద్ర బాబు బాష మార్చుకొని, తీరు మార్చుకోక పోతే ప్రజలే బుద్ది చెబుతారని ఆయన విమర్శించారు, తెలుగుదేశం కు ప్రజల్లో నూకలు చెల్లాయనీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్య మంత్రిగా సుపరిపాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.

మినీ జాబ్ మేళాకు విశేష స్పందన

విశాలాంధ్ర - నాయుడుపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ మరియు సిడాప్ సంయుక్త ఆధ్వ ర్యంలో మంగళవారం నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిర్వహించిన మినీజాబ్ మేళా కు విశేష ఆదరణ లభించింది. వివిధ రంగా లకు చెందిన 3 బహుళ జాతీయ కంపెనీలు పహరపూర్, బ్లూస్టార్,అమరారాజ సంస్థలు ఉద్యోగాల ఎంపిక కొరకు ఇంటర్వ్యూలు నిర్వహిం చారు. ఈ జాబ్ మేళాకు సుమారు 90 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. అందులో 34 మంది ఎంపికయ్యారని నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ,మధుసూదనవర్మ తెలియజేశారు.

వరి పంటలో ఆకుముడత తెగులు-సస్యరక్షణచర్యలు

విశాలాంధ్ర-కోట: ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో ఆకుముడత తెగులు ఆశించే అవకాశం ఉన్నందున రైతులందరూ నత్రజని ఎరువుల మోతాదును తగ్గించి వాడాలని మండలవ్యవసాయశాఖ అధికారి నిరంజన్ కుమార్ తెలిపారు మంగళవారం మండలంలోని కుక్కపాడు వంజివాక వెంకన్నపాలెం కోట తదితర గ్రామాలలోని పంట పొలాలను పరిశీలించారు ఈ సందర్భంగా వరిలో వచ్చే ఆకుముడతను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు వరి నాట్లు వేసేటప్పుడు నారుకొనలు తుంచి నాటడంద్వారా ఆకుముడతకలిగించే పురుగు,గుడ్ల నాశనం అవుతాయిని దీని ద్వారా తెగులు సోకే అవకాశం తగ్గుతుందన్నారు ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నిరంజన్ కుమార్,సాయి కుమార్,వ్యవసాయ సహాయకులు కొక్కుపాడు , వంజివాక,వెంకన్నపాలెం,కోట గ్రామాల రైతులు పాల్గొన్నారు

ముక్కంటి అన్నదానానికి రూ.1.08లక్షల విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విశాఖపట్టణంకు చెందిన గంప హరి అనే భక్తుడు మంగళవారం రూ.1,08,888లు విరాళంగా ఇచ్చారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలి సభ్యుడు సాధన మున్నా రాయల్, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

25న పట్టుబడిన వాహనాలు వేలం

విశాలాంధ్ర తిరుపతి క్రైమ్ : స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ తిరుపతి అర్బన్ పరిధిలో వివిధ నేరాలలో పట్టుబడిన 10 వాహనాలను ఈనెల 25 తేదీన వేలం వేనున్నట్లు ఆ స్టేషన్ సీఐ మంగళవారం ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎస్సీబీ అర్బన్ స్టేషన్ ఎదుట 25వ తేదీ ఉదయం 10:30 గంటలకు బహిరంగ వేలంలో పాల్గొనేవారు ముందస్తు రుసుము చెల్లించి హాజరు అవ్వాలని వారితోపాటు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకురావాలని షరతులు వర్తిస్తాయి అని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తి ఉన్నవారు సద్వినం చేసుకోవాలని కోరారు.

స్వర్ణమ్మకు జలహారతి – వందలాదిగా తరలి వచ్చిన భక్తజనం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డున ఉత్తర వాహినిగా ప్రవహించే స్వర్ణముఖినదికి మంగళవారం సాయంత్రం శాస్త్రోక్తంగా జలహారతి ఇచ్చారు. ఈ జలహారతి కార్యక్రమానికి శ్రీకాళహస్తి పట్టణ వాసులతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు వందలాదిగా తరలి వచ్చారు. శ్రీకాళహస్తి పట్టణం సన్నిధివీధిలో గల రాఘవేంద్ర స్వామి మఠం సమీపంలో ఈ జలహారతి కార్యక్రమానికి ముక్కంటి ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. కార్తీక మాసం చివరి రోజు పురస్కరించుకుని స్వర్ణముఖనదికి జలహారతి ఇచ్చారు. ఈ వేడుకల్లో తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి, ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ కార్య నిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు, డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి దళితవాడకు రెండెకరాల శ్మశాన స్థలం కేటాయించండి

-కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రతి దళిత వాడకు రెండెకరాల శ్మశాన స్థలం కేటా యిం చాలని...దళితవాడల అభివృద్ధికి జారీ చేసిన జీవో నంబరు:1235ను వెంటనే అమలు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి డిమాండు చేసింది. శ్రీకాళహస్తి పట్టణం లోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం కేవీపీఎస్ జిల్లా మహాసభల్లో భాగంగా రెండవ రోజు ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దళితు లు ఎదు ర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి తీర్మానాలు చేశారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కేవీపీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా అంగేరి పుల్లయ్య, జిల్లా అధ్యక్షుడిగా పి. మునిరామయ్య, ఉపాధ్యక్షులుగా కే.పెంచలయ్య, టీ.ముత్యాలయ్య, టి.శేఖర్, సెల్వరాజ్, ప్రధాన కార్యదర్శిగా దేశాండి అరుణాచలం, కార్యదర్శులుగా రెడ్డిపల్లి సురేష్, మునెయ్య, వెంకటేశ్వరావు, అన్నపూర్ణమ్మ, మధు, కోశాధికారిగా బాలాజీ, సభ్యులుగా హరి, రఘు, చైతన్య, విశ్వనాథం, గురవయ్య, రమేష్, ఏ. ప్రసాద్, అంక య్య, నరేంద్ర, మురళి, సిసింద్రీ, పోలయ్య, సుబ్రహ్మణ్యం. ఎస్ కే గౌస్ బాషా, కృష్ణయ్య, సురేష్, అరూల్, పి.బాలాజీ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి దేశాండి అరుణాచలం మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వారికే కేటాయిం చాలన్నారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండు చేశారు. సాంస్కృతిక రంగంలో పనిచేస్తున్న డప్పు, భజన కళాకారుల ందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి 45 ఏళ్ళకే పెన్షన్ అందజేయాలని కోరారు. కుల వివక్షను అంతం చేసేందుకు జస్టిస్ పునయ్య కమిషన్ ను అమలు చేయాలని డిమాండు చేశారు.

అభివృద్ధికి అడ్డాగా వేదంతపురం: ఎంపీపీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: సీఎం జగనన్నతోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతోందని తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వేదాంతపురం పంచాయ తీలో ఎంపీపీ మోహిత్ రెడ్డి గడప గడపకు మహా పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచా యతీ సర్పంచ్ తోట చిరంజీవి రెడ్డి, ఉప సర్పంచ్ చెరుకుల జనార్ధన్ యాదవ్ ఆధ్వర్యంలో గజమా లతో ఎంపీపీకి ఘనంగా స్వాగతం పలికారు. అధికారులను వెంట పెట్టుకొని గడప గడపకు వెళ్లా రు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విదుదల మాధవ రెడ్డి, సర్పంచ్ తోట చిరంజీవి రెడ్డి, ఉప సర్పంచ్ చెరుకుల జనార్ధన్ యాదవ్, ఎంపీటీసీ చెరుకుల కృష్ణవేణి, డివిజన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, చంద్ర మునిరాజు, రవిరెడ్డి, ప్రేమ్ కుమార్, పార్థ సారథి పాల్గొన్నారు.

ముక్కంటికి 108 వెండి దీపాల పర్వత హారతివితరణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామికి గుణపాటి శ్రీధర్, ఉమాదేవి అనే భక్తులు మంగళవారం 108 వెండి దీపాల పర్వత హారతి బహూకరించారు. ఈ పర్వతి హారతి విలువ రూ.2,20,990లు. ఈ వెండి పర్వత హారతినిధర్మకర్తలమండలిఅధ్యక్షులుఅంజూరు తారక శ్రీనివాసులు స్వీకరించారు. దాతలకు కృతజ్ఞతలుతెలియచేసిదర్శనఏర్పాట్లుచేశారు.అదేవిధంగాస్వామిఅమ్మవార్లతీర్థప్రసాదాలుఅందజేశారు.

దళిత సమరభేరిని జయప్రదం చేయండి :టీడీపీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతిలో ఈ నెల 24వ తేదీ గురువారం జరిగే దళిత సమరభేరి ప్రద ర్శన జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదిపా కుల గోపినాథ్ విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు గారి ఆధ్వర్యంలో గురువారం మధ్యా హ్నం 2 గంటలకు తిరుపతి నగరంలోని ఎన్టీఆర్ విగ్రహం నుంచి డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ విగ్రహం వరకు దళిత సమరబేరి ప్రదర్శన జరుగుతుందన్నారు. ఈ ప్రదర్శనకు దళితులు తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు ఎస్టీ సెల్ అధ్యక్షుడు సుబ్బయ్య, తిరుపతి పార్లమెంటు ఎస్సీ సెల్ కార్యదర్శి వెంకటసుబ్బయ్య, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్కల రమేష్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కూలి సన్నీ, కోబాకు లక్ష్మణ్, పసల రామకృష్ణ, వెంకయ్య బాబు, మణి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు డిమాండ్ డ్రాఫ్ అందజేత

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సులూరుపేట లో మంగళవారం షార్ కాంట్రాక్టరు ఇంటర్నేషనల్ అకాడమి ఆఫ్ ఎన్విరోన్మెంటల్ శానిటేషన్ అండ్ పబ్లిక్ హెల్త్, డిల్లీ వారు, విజయవాడ కేంద్రంగా లేబర్ కోర్టు నిర్ణయము ప్రకారము 106 మందికి షార్ రోడ్డు లోని సాయిబా బా మండపములో నలభై తొమ్మిది లక్షలు (49,03 ,346/గ్రాట్యుటి కాంట్రాక్ట్ కార్మికులకు డిమాం డు డ్రాఫ్టులు అందజే సారు. ఈ కార్యక్రమము లిసూళ్ళూరుపేట కార్మిక సమాఖ్య (ఎస్ కే ఎస్) సిఐటియు జాయింటుగా నిర్వహించింది. మొదటి డ్రాఫ్టు కాలువ రెడ్డి క్రిష్టమ్మకు కా. సాంబశివయ్య సతీ మణి కె. శ్రీనివాస్ కుమారి అందజేసారు.

జనసేనరౌడీసేనకాదు రాష్ట్రప్రజలకు సేవచేసే సేన

విశాలాంధ్ర -వెంకటగిరి : నెల్లూరు జిల్లా ఉమ్మడి ప్రధాన కార్యదర్శిగూడూరు వెంకటేశ్వర్లు మాట్లాడు తూ. సీఎం జగన్ రెడ్డి నరసాపురం సభలో మాట్లాడుతూ జనసేన పార్టీని రౌడీ సేన అని పవన్ కళ్యాణ్ గారిని దత్తపుత్రుడని విమర్శించటం చాలా విడ్డూరంగా ఉంది. రౌడీ రాజ్యం వెలుతున్నది. ఎవరనేది ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు బాగా తెలుసు మీ కుటుంబ చరిత్ర చూసుకుంటే మీ తాత మీ ముత్తాత మీ తండ్రులు నువ్వు నీ మంత్రి వర్గం నీ ఎమ్మెల్యేలు మీ అనుచర వర్గం మొత్తం కూడా వైసిపి నాయకులు రౌడీయిజం ఆంధ్రప్రదేశ్ ప్రజలకి చూస్తున్నారు. మత్స్యకారుల ఉపాధి గాలికొ వదిలేసి నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్న సమయంలో ఇప్పుడు హఠాత్తుగా వారిపై ప్రేమ పుట్టుకొచ్చినట్టు నటించటం నీకే ఎరుక. ఎలక్షన్లో మత్స్యకారులకు ఇచ్చిన వాగ్దానాలు ఏమి కూడా సక్రమంగా నిర్వహించుకుంటా వారికి డీజిల్‌లో పెట్రోల్ లో సబ్సిడీ ఇస్తామని చెప్పటం వారి పిల్లలకి చదువులకి స్కూల్స్ పక్కా గృహాలునిర్మించి ఇస్తామని చెప్పి వేటకి వెళ్లిన మత్స్యకారులకి మరణిస్తే10లక్షల రూపాయలు ఇస్తామని హామీని ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. కుట్రలు కుతంత్రాలుతో కోడి కత్తితో పొడిపించుకొని డ్రామా ఆడి16 నెలలు జైలు జీవితం గడిపిన.

100 రోజులు పూర్తి చేసుకున్న అన్న క్యాంటీన్

విశాలాంధ్ర -వెంకటగిరి : వెంకటగిరిలో... టిడిపి మాజీ ఎమ్మెల్యే శ్రీ. కురుగొండ్ల రామకృష్ణ గారి సౌజన్యంతో... నేటితో 100 రోజులు పూర్తయింది.తిరుపతి జిల్లా, వెంకటగిరి నియోజకవర్గం కేం ద్రం, పాత ఎమ్మార్వో ఆఫీస్ సెంటర్‌లో... తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జి, వెంకటగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శ్రీ. కురుగొండ్ల రామకృష్ణ గారి.. "కురుగొండ్ల చారిటబుల్ ట్రస్ట్" ఆధ్వర్యంలో పేద,బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం 5 రూపాయల భోజన "అన్న క్యాంటీన్" ను ప్రారంభించి నేటితో... అనగా 22 నవంబర్ 2022 మంగళవారంతో... "100 రోజులు" దిగ్విజయంగా పూర్తయింది.ఈ "అన్న క్యాంటీన్" లో ప్రతిరోజు 350 మంది పేద ప్రజలకు కేవలం 5 రూపాయలకే భోజనం పంపిణీ చేయడం జరుగుతుంది. స్థానిక టిడిపి నాయకులు "అన్న క్యాంటీన్" నిర్వహణలో వారి సేవలను అందిస్తున్నారు. "అన్న క్యాంటీన్" లో భోజనం చేస్తున్న నిరు పేద ప్రజలు "అన్నదాత సుఖీభవ" అంటూ... మాజీ ఎమ్మెల్యే శ్రీ.కురుగొండ్ల గారికి తమ వంతు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు... అన్న క్యాంటీన్ 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా పలు వురు టిడిపి రాష్ట్ర మరియు జిల్లాస్థాయి నాయకులు ఈ కార్యక్రమానికి హాజరు అయ్యారు.

PUBLIC NOTICE

BEFORE THE ARBITRAL TRIBUNAL
COMPRISE OF SOLE ARIBRATOR
P.P.SONI
Case No.ARB/BUCCS/264/139/2022
F.F. 25/11/22
Buldana Urban Co-op Credit Society
Buldana (Multistate), Branch: Tirupati
.. Disputant
//Vrs//
..Opponent
1. G. Subramanyam, At.50-50Mens Wear 333 beside Appolo Pharmacy, T.K. Street, Tirupathi, Tq.Dist. Tirupati. .. Borrower
2. D. Uma Maheshwar Reddy, At Po. 19.09. 78, II Floor Backside of Passport Office, STV Nagar, Tirupati, Tq.Dist. Tirupati. .. Guarantor
3. M.Siva Prasad, R/o Nitya Pooja Vijaya Boys Mens wear, 157, T.K. Sreet, Tiruapthi, T.q.Dist,Tirupathi District. .. Guarantor
Arbitration: For recover of outstanding loan amount 4,41,683/- under section 84 of Multi-state Co-operative societies Act 2002.
As the Disputant society has filed the dispute for recovery of loan amount of 4,41,683/- against you the opponent no.1 to 03 vide case on ARB/BUCCS/264/139 /2022 and there by you all added as party to dispute as opponent no.1 to 03 respectivlely. As you all the defendant have not beeen served through postal notice as issued by disputant society. So all the opponents as mentioned above are here by summoned to appear by self or authorized person before the tribunal on dt. 25/11/2022 by 11.00am. at Arbitration Tribunal, Hutatma Gore Path, Buldana Urban Co-op credit society. Buldana failure to remain present on given date will be assummed as you ahve nothing to say and order of ex-parte will be passed against you and award will be issue under section 84 of Multi-State Co-operative Societies Act,2002, Published in my Name, signature and stamp.
Buldana
Date: 19.11.2022
P.P. Soni,
Arbitrator Buldana

PUBLIC NOTICE

BEFORE THE ARBITRAL TRIBUNAL
COMPRISE OF SOLE ARIBRATOR
P.P.SONI
Case No.ARB/BUCCS/264/140/2022
F.F. 25/11/22
Buldana Urban Co-op Credit Society
Buldana (Multistate), Branch: Tirupati
.. Disputant
//Vrs//
..Opponent
1. M.Siva Prasad, R/o Nitya Pooja Vijaya Boys Mens wear, 157, T.K. Sreet, Tiruapthi, T.q.Dist,Tirupathi District. ... Borrower
2. D. Uma Maheswar Reddy, At.Po. 19-09-78 2Floor Back side of Passport Office, STV Nagar Tirupati, Tq.Dist. Tirupathi. .. Guarantor
3. G. Subramanyam, At.50-50Mens Wear 333 beside Appolo Pharmacy, T.K. Street, Tirupathi, Tq.Dist. Tirupati. .. Guarantor
Arbitration: For recover of outstanding loan amount 1,89,364/- under section 84 of Multi-state Co-operative societies Act 2002.
As the Disputant society has filed the dispute for recovery of loan amount of 1,89,364/- against you the opponent no.1 to 03 vide case on ARB/BUCCS/264/140 /2022 and there by you all added as party to dispute as opponent no.1 to 03 respectivlely. As you all the defendant have not beeen served through postal notice as issued by disputant society. So all the opponents as mentioned above are here by summoned to appear by self or authorized person before the tribunal on dt. 25/11/2022 by 11.00am. at Arbitration Tribunal, Hutatma Gore Path, Buldana Urban Co-op credit society. Buldana failure to remain present on given date will be assummed as you ahve nothing to say and order of ex-parte will be passed against you and award will be issue under section 84 of Multi-State Co-operative Societies Act,2002, Published in my Name, signature and stamp.
Buldana
Date: 19.11.2022
P.P. Soni,
Arbitrator Buldana

PUBLIC NOTICE

BEFORE THE ARBITRAL TRIBUNAL
COMPRISE OF SOLE ARIBRATOR
P.P.SONI
Case No.ARB/BUCCS/264/141/2022
F.F. 25/11/22
Buldana Urban Co-op Credit Society
Buldana (Multistate), Branch: Tirupati
.. Disputant
//Vrs//
..Opponent
1. A. Rajasekhar, At. Ramachandraiah (late), At Po, At 10-272/1A, Giridhardas Street, Tirupathi, Tq. Tirupati Dist.,Tirupati. ... Borrower
2. G. Gurumurthy,At. 5050 Mens Wear 333, Beside Appolo Pharmacy, T.K. Street, Tirupati Tq. Dist, Tirupati. .. Guarantor
3. M. Siva Prasad, At. Nitya Pooja Vijaya Boys Mens Wear , 157 T.K. Sreet, Tirupati, Tq. Dist., Tirupati. .. Guarantor
Arbitration: For recover of outstanding loan amount 1,88,122/- under section 84 of Multi-state Co-operative societies Act 2002.
As the Disputant society has filed the dispute for recovery of loan amount of 1,88,122/- against you the opponent no.1 to 03 vide case on ARB/BUCCS/264/141 /2022 and there by you all added as party to dispute as opponent no.1 to 03 respectivlely. As you all the defendant have not beeen served through postal notice as issued by disputant society. So all the opponents as mentioned above are here by summoned to appear by self or authorized person before the tribunal on dt. 25/11/2022 by 11.00am. at Arbitration Tribunal, Hutatma Gore Path, Buldana Urban Co-op credit society. Buldana failure to remain present on given date will be assummed as you ahve nothing to say and order of ex-parte will be passed against you and award will be issue under section 84 of Multi-State Co-operative Societies Act,2002, Published in my Name, signature and stamp.
Buldana
Date: 19.11.2022
P.P. Soni,
Arbitrator Buldana

PUBLIC NOTICE

BEFORE THE ARBITRAL TRIBUNAL
COMPRISE OF SOLE ARIBRATOR
P.P.SONI
Case No.ARB/BUCCS/264/142/2022
F.F. 25/11/22
Buldana Urban Co-op Credit Society
Buldana (Multistate), Branch: Tirupati
.. Disputant
//Vrs//
..Opponent
1. M. Purushottam Muni Reddy, S/o M. Nadhmuni Reddy, At.Po. 10.02.110, Theerthakatta Street, Tirupati, Tq. Dist.Tirupati. .. Borrower
2. G. Gurumurthy,At. 5050 Mens Wear 333, Beside Appolo Pharmacy, T.K. Street, Tirupati Tq. Dist, Tirupati. .. Guarantor
3. D. Uma Maheshwar Reddy, At Po. 19.09. 78, II Floor Backside of Passport Office, STV Nagar, Tirupati, Tq.Dist. Tirupati. .. Guarantor
Arbitration: For recover of outstanding loan amount 3,56,795/- under section 84 of Multi-state Co-operative societies Act 2002.
As the Disputant society has filed the dispute for recovery of loan amount of 3,56,795/- against you the opponent no.1 to 03 vide case on ARB/BUCCS/264/142 /2022 and there by you all added as party to dispute as opponent no.1 to 03 respectivlely. As you all the defendant have not beeen served through postal notice as issued by disputant society. So all the opponents as mentioned above are here by summoned to appear by self or authorized person before the tribunal on dt. 25/11/2022 by 11.00am. at Arbitration Tribunal, Hutatma Gore Path, Buldana Urban Co-op credit society. Buldana failure to remain present on given date will be assummed as you ahve nothing to say and order of ex-parte will be passed against you and award will be issue under section 84 of Multi-State Co-operative Societies Act,2002, Published in my Name, signature and stamp.
Buldana, Date: 19.11.2022
P.P. Soni,
Arbitrator Buldana

PUBLIC NOTICE

BEFORE THE ARBITRAL TRIBUNAL
COMPRISE OF SOLE ARIBRATOR
P.P.SONI
Case No.ARB/BUCCS/264/144/2022
F.F. 25/11/22
Buldana Urban Co-op Credit Society
Buldana (Multistate), Branch: Tirupati
.. Disputant
//Vrs//
..Opponent
1. D. Uma Maheshwar Reddy, At Po. 19.09. 78, II Floor Backside of Passport Office, STV Nagar, Tirupati, Tq.Dist. Tirupati. .. Borrower
2. M. Purushottam Muni Reddy, S/o M. Nadhamuni Reddy, r/o At. Po. 10.02.110, Theerthakatta Street, Tirupati, Tq. Tirupati Dist. Tirupati. ... Guarantor
3. G. Subramanyam, At.50-50Mens Wear 333 beside Appolo Pharmacy, T.K. Street, Tirupathi, Tq.Dist. Tirupati. .. Guarantor
Arbitration: For recover of outstanding loan amount 4,72,666/- under section 84 of Multi-state Co-operative societies Act 2002.
As the Disputant society has filed the dispute for recovery of loan amount of 4,72,666/- against you the opponent no.1 to 03 vide case on ARB/BUCCS/264/144 /2022 and there by you all added as party to dispute as opponent no.1 to 03 respectivlely. As you all the defendant have not beeen served through postal notice as issued by disputant society. So all the opponents as mentioned above are here by summoned to appear by self or authorized person before the tribunal on dt. 25/11/2022 by 11.00am. at Arbitration Tribunal, Hutatma Gore Path, Buldana Urban Co-op credit society. Buldana failure to remain present on given date will be assummed as you ahve nothing to say and order of ex-parte will be passed against you and award will be issue under section 84 of Multi-State Co-operative Societies Act,2002, Published in my Name, signature and stamp.
Buldana, Date: 19.11.2022
P.P. Soni,
Arbitrator Buldana